
# గ్రామ కైఫీయ్యత్తులు

## గుంటూరు తాలూకా




ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్
తారనాక, హైదరాబాద్ - 500 007.
2005

CI

ఆంధ్రప్రదేశ్ రాజ్య అభిలేఖాగారము-రెగ్యులర్ మోనోగ్రాఫ్

# గ్రామ కైఫియ్యత్తులు

## గుంటూరు తాలూకా

(రెండవ భాగము)

ప్రచురణకర్త :

శ్రీ ఆర్. పార్థసారథి, ఐ. ఏ. ఎస్.

కమీషనర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్

తారనాక, హైదరాబాదు-500 007

2005

ఆగస్టు, 1982
ప్రథమ ముద్రణ : 250 కాపీలు
ద్వితీయముద్రణ - 2005
కాపీలు : 200

వెల : రు.50

కాపీ రైటు :
ఆంధ్రప్రదేశ్ రాజ్య అభిలేఖాగారము
తారనాక, హైదరాబాదు-500 007

Printed at Shri Gopala Kwik Graphics, Hyderabad -39

सत्यमेव जयते

RAJ BHAVAN,
Hyderabad-500 041
*17th August,* 1982

# MESSAGE

The preservation of records and documents for the use of posterity and research work is one of the essential preconditions to building and reconstructing our history. The Andhra Pradesh State Archives Department has been a vital source of information and its valuable contribution to bridging the past with the present and the future has been note worthy.

2. It is in this context the Monographs on "Andhrodyama Charitra", "Audhunika Andhra Desa Charitra", "Guntur Kaifiyats" and "Draksharama Inscriptions" being brought out this year by the State Archives Department adds to the wealth of information through the monograph series.

3. While congratulating the Department on this choice, I have great pleasure in giving my best wishes for the success of this venture.

**(K. C. ABRAHAM)**

# PREFACE

*The great Antiquarian :*

The great 'Antiquarian' and scholar-administrater, Col. Mackenzie, created out of his work in the territories of Mysore and Ceded districts valuable records which help in the reconstruction of a quantitative socio-economic history of India relating to the territories covered by the treaty with the British signed by Nizam in 1800. The Nizam ceded to the 'British-Raj', territories acquired from Mysore, covering the districts of Bellary, Kurnool, Anantapur and Cuddapah. Col. Mackenzie was appointed by the Governor General "to undertake a survey on an extensive scale of the territories lately subjected to the Company. The attention of the surveyor was not to be eonfined to mere military or geographical figures of statistical accounts of the whole country" Col. Mackenzie's survey of Ceded Districts was completed by 1814.

*Mackengie Kaifiyats :*

The 'Dandakaviles' or village records, containing fund of information about political, religious, social and economic conditions in the village in the custody of village officers who recorded important events, enthused Mackenzie into a systematic collection of the material from different parts of Andhra Desa. Mackenzie's assistants, Kavali Venkata Borayya, Lakshmayya and others prepared a digest of village records Jotted by Karnams, which are known as 'Kaifiyats'. Partly fable, mostly the kaifiyats are 'authentic-accounts' with locational details like Agro-climatic and economic conditions, mineral wealth details of grants and grantees, legends of pilgrim centres, family accounts of zamindaris and 'nuances' of trade.

*Guntur Kaifiyats :*

The Department of Archives has initiated research projects based on these collections and microfilm copies of the Brown's reproductions of original Mackenzie' collections. The present publication is an

outcome of such efforts on Guntur Taluk. We wish to publish taluk-wise information which would be handy, and cost-wise, within the reach of the users among public men, academicians and research scholars. The information gleaned from 'Guntur Kaifiyats' encompass the present Guntur District which was earlier known as Velanadu in the east, bounded by Pallinadu in the West, and 'Kammanadu' in the South. The subject of the Kaifiyat covers the period of Kakatiyas, and the Reddies of Kondaveedu during periods till the Guntur Circar ceded to the British Raj. The Kaifiyats represent a singular mosaic' of fact and fiction, puranic and legend, eulogising and abusing, ethical and philosophical and material and the temporal. Starting with a puranic account of a village contained in the so called stalapuranas ' and superstitious myths, Kaifiyats set-foot on the ground and describe the land, the rates, extents, family history grants made to pandits and purohits, veterans and vaidyas, trade names and measurement like 'Katta', 'Kunta', 'martoor', etc. There is an interesting reference to 'Arava-Karanams' (Tamil, Karanams), who used to write the accounts of Kondaveeti-Haveli till Nyogi Karanams supplanted them. Interesting and unusual taxes like the 'Vruthi-Pannu' (tax on birth), 'Poyyala-Pannu' (tax on ovens) and 'Sisuvula-Pannu' (tax on babies) give curious insight into the approach of the kings and chieftains to problems of State economy and State craft. The commentary, here and there, is designed to 'lift-up' the contents of the book, but the reader has been left much of the joy of the such discovery by himself from inscriptions. While throwing the kaifiyats open to the discerning scholars and readers, I am reminded of Right Honourable Shri Srinivasa Sastry's exposition of Ramayana and what it means to different People. I would say the same thing about kaifiyats; in Sri Sasry's inimitable style of English as follows: "There is an illimitable ocean spread out before us as witness to the majesty and incomprehensibility of the Nature. On the shore of the beach you may have a poet thinking in rhapsodies of what he sees and the splendours that meet his vision; A philosopher will amuse and reconstruct the very great thought that put these things together in space You may have a pious man who simply takes his mind to the consciousness and

contemplation of the Great Almighty who made the ocean, the sky and things that revolve in eternal 'samsara'. At the same time, with these people of high quality, you may have children playing on the beach who merely take up the sands and throw them at each other. Each does his part." The Mackenzie inscriptions are to me, like that veritable and expanding sea before the philosopher, the poet, or the God man and finally the children. (perhaps all of us). The monograph is a happy blend of the historical, locational, the stylistic, the philosophical and devotional aspects, welded and meshed into a detailed account. I leave it to different sections of the people to make different uses of it.

R. PARTHASARATHY, I. A. S.,
*State Editor,*
*District Gazetteers*
*and*
*Commissioner of Archives,*
*Andhra Pradesh.*

State Archives,
Tarnaka,
Dated : 12-8-1982

# విషయసూచిక


| | పేజీ నంబరు |
|---|---|
| 1. అంన్నప్పఱ్రు | 1 |
| 2. అన్నప్పఱ్రు | 4 |
| 3. కారెంపూడిపాడు | 6 |
| 4. కొండ జాగర్లమూడి | 8 |
| 5. కొప్పఱ్రు | 9 |
| 6. కోవెలమూడి | 11 |
| 7. గారపాడు (1817 A.D) | 13 |
| 8. గారపాడు | 14 |
| 9. I. గుంటూరు | 17 |
| 1. గజపతివారి యేలుబడి వృత్తాంతము | 26 |
| II. గుంటూరు | 68 |
| 1. హవీబుల తహశీలు పేర్లు | 71 |
| 10. గుండ్లవరం | 72 |
| 11. గొడవఱ్రు | 75 |
| 12. గొరిజవోలు | 83 |
| 13. చముఌ్లమూడి | 86 |
| 14. చవడవరం | 89 |
| 15. చింత్తపల్లిపాడు | 91 |
| 16. జానంచుండూరు | 93 |
| 17. తులఌపాడు | 95 |
| 18. నారాకోడూరు | 98 |
| 19. ప్రత్తిపాడు | 100 |

# అంన్నపర్రు

## కైఫియ్యత్తు మౌజే అంన్నపర్రు, సముతు నాదెండ్ల, సర్కారు ముర్తజానగరు, తాలుకా సత్తెనపల్లి

యీ స్థలమందు పూర్వం జయనులు కాపురంచేశ్ని స్తలమయిన దిబ్బ వకటి వుంన్నది గన్కు దానియందే పురము వున్నది. జయనులు ఖిలమయ్ని తర్వాతను, దక్షిణాదిన వుండ్ల బడ్డషవంట్టి బిరుమన కాపరస్తులయ్ని రాజులు అన్నంరాజు, కోనంరాజు, జిగిలిరాజు, అనేవారలు అన్నదంమ్ములు అర్ధవంత్తులైయుండి వొకానొక యుపద్రవంచేతను యీదేశాన్కు వచ్చి అన్నంరాజు త్నపేరిట అంన్నపర్రి అనే గ్రామం కట్టించ్చినాడు. కడసారిహాడైన రాజు వీరిదగ్గెరినుంచ్చి లేచిపోయి యీ గామాన్కు దక్షిణపార్శ్వం రాజుపాలెం అనేది వేరే పాలెం కట్టుకుని కాపురం వుండినాడు. తతింమ్మా యీముగ్గురు అన్నపర్తిలోనే వుంన్నారట. ఈ హేతువువల్ల నంచ్చివుంన్న అంన్నపర్రి అనే పేరు వచ్చినది.

గజపతి సింహాసనస్తుడయ్ని గణపతి మహారాజుగారు శాలివాహనం ౧౦౫౬ శకం (1134 AD) లగాయతు ప్రభుత్వం చేస్తూవుండ్డే యెడల వీరిదగ్గర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ శక (1145 AD) మంద్దు అగు నేటి రక్తాక్షి సంవ్వత్సర భాద్రపద బ ౩౦ అంగార్కవారం సూర్యగ్రహణ కాలమంద్దు ప్రభువుదగ్గిర దానం బట్టి బ్రాంహ్మల్కు గ్రామ మిరాశీలు నిర్ణయించి యిచ్చే యెడల యీగ్రామాన్కు యజుశ్శాఖాధ్యయనులుంన్ను శ్రీవత్సస గోత్రులుంన్ను అయ్ని అన్నపర్తివారి ఆరువేల నియోగ్యుల్కు ఏకభోగంగ్గా కర్ణీకం మిరాశీ నిర్ణయించినారు.

అప్పట్లో గ్రామమంద్దు శ్రీ ఆంజనేయ స్వామివార్కి ఆలయం కట్టించ్చి ప్రతిష్ఠ చేశినారు.

వడ్డె రెడ్డి కర్నాట్క ప్రభుత్వములు జర్గిన తర్వాతను దేశాన్కి మొగలాయి అధికారం వచ్చి సర్కారు సముతు బందీలు చేశేటప్పుడు యీగ్రామము నాదేండ్ల సముతులో చేరినది. సముతు అమీలు దేశస్తులపరంగా బహుద్నిములు అమానీ మాల్లియ్యతు జరిగినది. తదనంతరం కొండ్డవీటి శీమ జమీదార్ల కు మూడువంట్లుచేశి పంచిపెట్టే యెడల యీగామ సర్కారు మజుందార్లు అయిన మానూరి వెంక్కన్న పంత్తులుగారి వంటులో చేరినది గన్కు స్న ......... ఫసలి లగాయతు వెంక్కన్న పంత్తులుగారుంన్ను ప్రభుత్వం చేస్తూవుండగా చేసిన ధర్మములు :

| | | |
|---|---|---|
| కు | ౦ ॥ ౦ | ఈ గ్రామంకు గ్రామవాసంగా వుండుగన్కు శ్రీ ఆంజనేయ స్వామివార్ని పునః ప్రతిష్ఠచేసి గుడి కట్టించ్చి నిత్య నైవేద్య దీపారాధనల్కు యిచ్చిన యినాం - |
| | ౦ ॥ ౦ | యీ దేవస్థానం దగ్గర వాయించే భజంత్రీల్కు |
| | ౦ ॥ ౦ | యీ గ్రామం యొక్క కాపుఅయ్ని కల్లామూర్తి గ్రామాన్కు వుత్తర పార్శ్వం నల్లగుంట అనే చెర్వు తవ్వించ్చినంద్కు యిచ్చిన యినాం. |
| | ౦ । ౦ | గ్రామ పౌరోహితున్కి పూర్వం నుంచి యున్నది జారీ చేశినది. |
| | ౧ ॥ ౦ | |

ఇనాములు యిప్పించినది *సదరు ఫసలి లగాయతు* స్న ౧౧౪౦ ఫసలి (1730 AD) వరకు ప్రిభుత్వం చేశెను -

తదనంతరం అప్పాజీ పంతులుగారు ప్రిభుత్వాన్కు వచ్చి స్న ౧౧౪౧ ఫసలి (1731 AD) లగాయతు స్న ౧౧౪౩ ఫసలి (1733 AD) వర్కు ప్రిభుత్వము చేశెను.

వీరి తరాలయంద్దు వెంక్కటాద్రియునింగ్గారు స్న ౧౧౪౪ ఫసలి (1734 AD) లో ప్రిభుత్వాన్కు వచ్చి కొల్లారమణప్ప అనే *మజుమూరి* పొలిమేర తొక్కినాడు. ఇతనికి కు ౦౫౦ పొలిమేర మాన్యం నడపించి పయ్నివారు చేశ్ని ధర్మములు నడపించి స్న౧౧౬౦ ఫసలి (1760 AD) వర్కు ప్రిభుత్వం చేశెను.

తదనంత్తరం వెంక్కట కృష్ణనింగారు స్న ౧౧౬౧ ఫసలి (1751 AD) లో ప్రిభుత్వాన్కువచ్చి భట్టుమూర్తి అనే భటాద్రిజుకు పద్యాలు చెప్పినందుక్కు కు ౧ పొలం మాన్యం యిప్పించి సదరహిపసలి లగాయతు స్న ౧౧౮౧ ఫసలి (1771 AD) వర్కు ప్రిభుత్వం చేశ్ని తర్వాతను పయ్ని వ్రాసిన్ని అప్పాజీ పంతులుగారి కొమారులయ్ని వెంక్కటేశం గారు తాలూకా స ౪౦ పంచ్చుకొన్నారు గన్కు యీగ్రామం వెంక్కటేశంగారి వంట్టులో వచ్చిన్న సత్తినపల్లి తాలుకాలో దాఖలు అయ్నిందున్ని స్న ౧౧౮౨ ఫసలి (1172 AD) వర్కు ప్రిభుత్వంచేస్తూ చేసిన్ని ధర్మములు -

| | |
|---|---|
| కు ౧ | రామరాజు వీరంన్న శాస్తుల్లుగార్కి యిచ్చిన్న మాన్యం |
| ౧ | గండు ఆదెన్న దీక్షితులుగారికి |
| ౦ ౫ ౦ | చీకుల గోపాల శాస్తుల్లుగారికి |
| ౦ । = | గొడుగుల మహాదేవశాస్తుల్లుగారికి |
| ౦ । ౦ | బ్రహ్మజోశ్యుల కేశవభట్లుగారికి |
| ౦ ౦ = | భరతుల వీరంభొట్లుగారికి |
| ౦ ౫ ౦ | కులసాని అయ్యన వూరచెర్వు తవ్వించినందుక్కు యిచ్చిన మాన్యం |
| ౩ ౫ | |

యినాములు యిప్పించి సదరహి ఫసలి లగాయతు స్న ౧౨౦౫ ఫసలి (1795 AD) వర్కు ప్రిభుత్వం చేశెను. తదనంతరం వీరి కొమారులయ్ని రమణయ్యరావుగారు ప్రిభుత్వాన్కు వచ్చి చేశిన ధర్మములు.

| | |
|---|---|
| కు ౨ । ౦ | మజుమూరి కరణాల్కు వుండ్డుకున్న యినాములు. మొగలాయి అమాని ప్రిభుత్వంలో మీరుహసను ఖానుడు అనే అమీరు సుభావారి దగ్గర సమీప వర్తిగా వుండగన్కు అతనికి యిచ్చిన యినాము. |
| ౪ । ౦ | |

కు ౧ । ౦ — గ్రామచాకల్లకు

౧ వడ్లకమ్మల్లకు

౦ । ౦ సరాబ్కు

౧ । ౦

గ్రామ గుడికట్టు మినహా— కు౮౦

కు ౧ గ్రామకంఠం—

౧ చెర్వులు ౩ కి

౧ గ్రామ చెర్వు వూర్కి వుత్తరపార్శ్వం.

౧ యీ చెర్వుకి వుత్తరం నల్లగుంట.

౧ గ్రామాన్కు పశ్చిమం చాకలగుంట.

౧ తోటలు ౩ కి

౧ గ్రామాన్కు తూర్పు కలసాని రఘునాయకులు వేయించ్ని తోట.

౧ వూరికి పశ్చిమం కొల్లామూర్తి వేయించిన వనం తోట.

౧ మరిన్ని గ్రామాన్కి వుత్తరం నల్లకుంట చెర్వు దగ్గిర వేయించిన వనం తోట.

కు ౨ యేర్లు కాలవలు -

౦ ౪ ౦ డొంకలు ౨ కి -

౧ ౪ । ౨ యినాములు -

౧౬॥౦ గ్రా తతిమ్మా ౬ ౦ ।

ఆన ౧౮౧౨ సంవత్సరం నవంబరు ది ౧౫ తేదీ అంగీరసనామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారం.

---

మైక్రోఫిల్ము రోల్ నెంబరు : 1

మె. వాల్యూము నెంబరు : 1

ఫోలియో : 40 B- 42 A

# అన్నపర్రు

కయిఫియ్యతు మౌజే అన్నంపర్రు, సముతు నాదెళ్ల, తాలూకే సత్తెనపల్లి యిలాకే రాజామానూరు వెంకటాద్రి మయినరు జమీదారు స్న౧౨౨ఫసలీ మజుకూరి కరణాలు అనపర్తి క్రిష్ణమరాజు, బుచ్చిరాజు, పెరుమాళ్ళ శేషప్ప, మంత్రిప్ప మొదలయినవారు వ్రాయించినది.

పూర్వం బొబ్బిలి దేవమహారాజు బొబ్బిలిపట్నంలో వుండి రాజ్యభారం చేస్తూవుండగా అప్పట్లో అతిసమ్మంధమయిన జయినులు కొందరు యీస్థలానికివచ్చి గ్రామం యేర్పరచుకొని రాజవోలు అని నామాంకితంవుంచి కొన్నిదినములు ఆస్థళమందు కాపురంవుండి కాలాంతర అవస్థ చాతను జయినులు ఖిలపడిపోయిన మీదట ఆస్థలం పాడయి దిబ్బగావుండగా దక్షిణాది చిరమన కాపరస్థులయిన అన్నంరాజు చిగిలిరాజు కోనంరాజు అనేవారు అన్నదమ్ములు అర్థవంతు లయివుండి యీదేశానకువచ్చి యీజయినుల సమ్మంధమయిన వాటిమీద అన్నంరాజు తనపేరిట గ్రామంకట్టుకొన్నందున గ్రామానికి అన్నంపర్రు అనే వాడికె వచ్చినది. గజపతి సింహాసనస్థు డైన గణపతిదేవ మహారాజులుంగారు ప్రభుత్వంచేస్తూ వుండేయడల వీరివద్ద వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామన్నగారు సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరిణీకపు మిరా శీలు నిర్ణయించే యడల యీగ్రామానికి యజుశ్శాఖాధ్యాయనులున్ను శ్రీవత్సస గోత్రులయిన అన్నపర్తివారికి మిరాశీ యేకభోగముగా యిచ్చినారు. తత్సంతతివారు పరంపరా అనుభవిస్తూ వున్నారు. అప్పట్లో సదరహీ గ్రామ మిరాశీదార్లు అయిన అన్నంపర్తివారు యీగ్రామమధ్య మందు ఆంజనేయస్వామి వారికి ఆలయం కట్టించి ప్రతిష్ట చేసినారు. తదనంతరం మల్కి విభురాంపాదుషహవారు దేశం ఆక్రమించుకొని సముతుబందీ వగయిరాలు నిర్నయించేయడల యీగ్రామం నాదెళ్ల సముతులో దాఖలుచేసి సముతు చవుదరు, దేశపాండ్యాలు అమీన్లు పరంగా అమానీ మామ్లియ్యతు జర్గించుకొంటూ వచ్చినారు. స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో ముఖారసువారు కొండవీటిశీమ జమీదార్లకు పంచిపెట్టేయడల యీగ్రామం సర్కారు మజుందారు డయిన మానూరు వెంకన్న పంతులు వంటులోవచ్చి చిల్కలూరిపాటి తాలూకాలో దాఖలు అయి నది గనుక వెంకన్న పంతులు ప్రభుత్వం చేస్తూన్ను యీగ్రామంలో శ్రీఆంజనేయస్వామివారిని పునః ప్రతిష్టచేసి గుడికట్టించి నిత్య నైవేద్య దీపారాధనలకు యిచ్చిన మాన్యం-కు ౦౹౦ యీదేవస్థానం భజంత్రీలకు యిచ్చిన మాన్యం కు ౦౹౦ యీ గ్రామం యొక్క కాపు నొల్లా మూర్తి వేయించిన చర్వుకు యిచ్చిన మాన్యం కు ౦౹౦ యీప్రకారము గా వెంకన్నగారు స్న ౧౧౪౦ (AD 1730) ఫసలీ వరకు ప్రభుత్వం చేసిన తదనంతరం యీయన తమ్ము డయిన అప్పాజీ పంతులు ప్రభుత్వంచేశిన మీదట యీయన కొమారుడు వెంకటాద్రియునింగారు అధికారంచేస్తున్ను స్న ౧౧౪౪ (AD 1734) ఫసలీలో మజుకూరి కాపు అయిన నొల్లా రవణప్ప పొలిమేర తొక్కినందున యితనికి కు ౦౹౦ పొలిమేర మాన్యం యిచ్చినారు. తదనం

తరం వెంకట కృష్ణనింగారు స్న ౧౧౬౦ (AD 1750) ఫసలీ లగాయతు ప్రభుత్వం చేస్తూవుండే యడల భట్టుమూర్తి అనే భట్టురాజు పద్యాలు చెప్పినందున కుచ్చెలపొలం మాన్యం యిచ్చినారు. తదనంతరం నవాబు ముఖారసుఖానువారు కొండవీటి ఖిల్లాకు జాహగీరుగా వద్దని యిది గ్రామాదులు నవాబు ఫతుల్లాఖాన ఖిల్లేదారుపరం చేసినారు గనుక అప్పట్లో యీ గ్రామం హవేలీజాహగీరులో దాఖలుఅయి ముప్పైఅయిదు సంవత్సరములు జాహగీరు నడ్చినది. రాజా మానూరు వెంకట కృష్ణనింగారు స్న ౧౧౭౮ (AD 1768) ఫసలీ వరకు ప్రభుత్వం చేశిన మీదట యితని కొమారుడయిన నరసన్నారావుగారు వెంకటేశంరావుగారున్ను తాలూకా చెరిసఖం పంచుకునేయడల యీ గ్రామం వెంకటేశంరావువారి వంతులోవచ్చి సత్తెనపల్లి తాలూకాలో దాఖలు అయినది గనుక వెంకటేశంరావుగారు స్న ౧౧౮౨ (AD 1772) ఫసలీ లగాయతు స్న ౧౨౦౫ (AD 1795) ఫసలీ వరకు ప్రభుత్వం చేసిన మీదట యీయన కొమారుడయిన రమణయ్యారావుగారి ప్రభుత్వములో అచ్యుతన్న శేషాద్రి సోమయాజులు యీ గ్రామానకు అధికారానికివచ్చి యీ గ్రామమధ్యమందు శివాలయం కట్టించి విశ్వేశ్వరుడనే లింగమూర్తిని ప్రతిష్ట చేశినారు. స్న ౧౨౦౬ (AD 1796) ఫసలీ లగాయితు స్న ౧౨౨౪ (AD 1814) ఫసలీ వరకు రమణయ్యారావుగారు అధికారంచేసి చనిపోయిన మీదట యీయన తమ్ముడయిన వెంకటాద్రివు మయినరీలో వున్నారు గన్కు హానరెబల్ కుంఫిణీవారు మేనేజర్ల పరంగా అమానీ మామిలియ్యతు జరిగించుకొంటూ వున్నారు. యీ గ్రామంలో విశ్వేశ్వరస్వామి దేవాలయం౧ ఆంజనేయుల దేవాలయం ౧యీ రెంటికి పూజా నైవేద్యాలు జర్గుతూవున్నది.

(యిక్కడ స్థలం మూలంలో ఖాళీగావున్నది)

# కారెంపూడిపాడు

కైఫియ్యత్తు మౌజే కారెంపూడిపాడు, సంతు పొంన్నూరు, తాలూకే సత్తెనపల్లి సర్కారుముత్తు॥ జాంన్నగరు రాజా మానూరి వెంక్కట రమణయ్యరావు గారు:-

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశక వర్షంబులు౧౬౧౬ (1694 A.D) అగునేటి ఆనంద్ద నామ సంవ్వత్సర వైశాఖ బహుళ ౩౦ సోమవారం సూర్యోపరాగ పుణ్యకాలమంద్దు కృష్ణాతీరమంద్దున జొన్నలగడ్డ అంన్నం బొట్ల గారి పుత్రులైన మూర్తిభట్లుగార్కి మజుందాలు అయ్ని మహారాజశ్రీ మానూరి కొండ్డలరాయలగారి పుత్రులయ్ని వెంక్కంన్న పంతులుగారు సంతు నాదెండ్ల హవెలీ గ్రామాదులలో కారెంపూడిపాడు అనే గ్రామం అయిదు వరహాల్కు శ్రోత్రియంగా అగ్రహారం గ్రామ మిరాశీతోకూడా దానప త్రిక వ్రాయించ్చి యిప్పించ్చి నడిపించ్చినారు గన్కు అనుభవిస్తూవున్న పింమ్మట తద్దత్త పుత్రులయ్ని మానూరి వెంక్కటాద్రియునింగారు ఆప్రకారంగ్గానే జర్గించిరి. గన్కు యీ మూర్తిభట్లుగారు అగ్నిష్టోమంచేస్కుని నిత్య కర్మాద్యనుష్టాంన్నములు జర్పుకుంటూ వున్న మీదట యీమూర్తిసోమయాజులుగారు పరలోక గతుడాయెను. యీయ్న కొమారుడయ్ని విశేశ్వర సోమయాజులుగారు వేదశాస్త్ర శ్రౌత జ్యోతిష విద్వజ్జనమంత్రాంగ్గ ప్రబలులై సంస్తానములోఆస్తాన పూజిత ప్రాబలులై లౌకిక వైదిక ప్రాబలులై జర్పుకుంటూ వున్నంత్తల్లో యీయ్న అంన్నకొమారులయ్ని రాజామానూరి వెంక్కట కృష్ణంమ్మ బహద్దరుగారుంన్ను చాలా ప్రీతిచేశి ఇంద్దోళి కాళ్వ బహుమానములు యిప్పించ్చి పూర్వులు జరిపినట్టుగానే అగ్రహారపు దానపత్రిక వ్రాయించ్చి యిప్పించ్చినడిపిస్తూ వుండ్డిరి. అంద్దు పిమ్మట రాజా వెంక్కట కృష్ణంమ్మగారి దొరతనంలో అప్పాజీ పంతులుగారి కొమారుళ్లుఅయ్ని మానూరి వెంక్కటేశం పంతులుగారు సంతుహవేలి గ్రామాదుల వ్యవహారం విచారిస్తుంన్న అగ్రహారం గ్రామసనదు విశ్వేశ్వర సోమయాజులగారి పేరను వ. ౨॥ యిరువై అయిదు వరహాల్కు వృషనామ సంవత్సర వయిశాఖ శుద్ద ౧౫ ల రోజున వ్రాయించ్చి యిప్పించ్చినారు. దేశపాండ్యాలు అయ్ని బలభద్రపాత్రుని అప్పన్నాగారు యీగ్రామానికి మిరాశి దానపత్రిక శా॥ ౧౬౭౭ (1755 A.D) అగునేటి యువనామసంవ్వత్సర వయిశాఖ శుద్ద ౧౫లు రోజ్ను విశ్వేశ్వర సోమయాజులుగారి పేరను వ్రాయించ్చి యిప్పించినారు గన్కు మిరాశీల వాజుమాలతో కూడా అగ్రహారీకులు అనుభవిస్తూ వుండిరి. అంతట రాజామానూరి వెంక్కట కృష్ణంమ్మగారి పుత్రులయ్ని మానూరి వెంక్కటేశం గారున్ను తాలూకా పంచ్చుకుంన్న మీదట యీభాగం వెంకటేశంగారి భాగంలోవచ్చినది. గన్కు తమ పూర్వులు జర్పించ్చిన క్రమంగ్గానే వ. ౨॥ యిరవై అయిదు వరహాల్ను శ్రోత్రియం బేరీజు నిర్ణయంచేశి విశ్వేశ్వర సోమయాజులుగారి పుత్రులయిన మూర్తిసోమయాజులుగారి అన్నకొమారుడయ్ని రామేశ్వర సోమయాజులుగారి పేరను దానపత్రిక వ్రాయించ్చి యిప్పించ్చిశా॥ ౧౭౦౨ (1780 A.D) అగునేటి శార్వరి సంవ్వత్సర శ్రావణ బ౨ లు రోజ్ను యిప్పించ్చడమయ్నది. దేశ పాండ్యా అయ్ని పౌత్రుని చంన్నప్పగారు పూర్వ ప్రకారంగ్గానే మిరాశి

దానపత్రిక శకం ౧౭౦౪ (1782 A.D.) అగునేటి శుభకృతునామ సంవ్వత్సర శ్రావణ బహుళ ౧౩ రోజ్ను వ్రాయించ్చి యిప్పించ్చినారు. మానూరి వెంక్కటేశంగారి పుత్రులయ్ని రాజామానూరి రమణయ్యారావుగారు ఆప్రకారంగ్గానే జరిగిస్తూ వున్నారు గన్కు యీమూర్తి సోమయాజులుగారున్ను రామేశ్వర సోమయాజులుగారి కొమాళ్లుఅయ్ని వెంక్కట నరసింహ్వ సోమయాజులుగారున్ను మిరాశీల వాజుమాలతో కూడా అనుభవిస్తూ వున్నారు. శా౧౭౩౪ (1812 A.D.) అగునేటి ఆంగ్గిరస నామ సంవ్వత్సర ఆశ్వీజ బహుళ ౧౨ స్థిరవారము అగ్రహారమయ్ని కారెంపూడిపాడు గ్రామం ౧ కి గ్రామసీమ చిహ్నాలు.

గ్రామాన్కు యీశాన్యభాగమంద్దున వట్టిచేరుకూరు ముట్నూరు కూడల్ని జొన్నలగడ్డ దక్షిణ మూర్తి సోమయాజులుగారు వేయించ్చిన కుంట్ట చిహ్నా. అక్కడ నుంచ్చి తూర్పు ముఖమయి నడవగా పులిచింతల కుంట పడియ చిహ్నా. అక్కడనుంచ్చి ఆగ్నేయముఖముగా ముట్నూరి చరువు దాటి దక్షిణముఖమేపోగా ముట్నూరు కొర్లిమర్ల కూడలి, ముంమ్ములు కుంట్ట పడియం, శంఖ చంక్రాత్కితమైన యర్రరాతి కుంట్ట చిహ్నా. అక్కడ నుంచ్చి పడమటి ముఖమయి నడవగా కొర్లిమర్ల తెరువుదాటి నైరృతి ప్రతీచిముఖమై నడవగా కొర్లిమర్ల, మల్లారి కూడలి రాళ్ల కుంట్ట చిహ్నా. అక్కడనుంచ్చి వుత్తరముఖమై నడవగా, వల్లూరి మంగ్గిపురం, కూడలి యర్రరాతి కుంట్ట వడియచిహ్నా. అక్కడనుంచ్చి వుత్తరముఖమై నడవగా వంగ్గిపురం తెరువుదాటి ఉత్తరముఖమై నడవగా నౌపాటి తెరువులో పిల్లికుంట్ట చిహ్నా. అక్కడనుంచ్చి పడమటి ముఖమయి నడవగా మూలకుంట్ట చిహ్నా. అక్కడనుంచ్చి వుత్తరముఖమయి నడవగా వంగ్గిపురం చెర్కూరు కూడలి చిహ్నా. అక్కడనుంచ్చి ఉత్తరముఖమై నడవగా మూల కుంట్ట తెల్లపొద చిహ్నా. అక్కడనుంచ్చి తూర్పు ముఖమై నడవగా జంమ్మకుంట్ట వడియచిహ్నా. అక్కడనుంచ్చి తూర్పుముఖమై నడవగా జచ్చుకుంట్ట వడియె చిహ్నా. అక్కడనుంచి తూర్పు ముఖమై నడవగా చెర్కూరు తెరువు దాటిపోగా మంగ్గలకుంట్టవడియ నడవగాద... దపు కట్ట మీదుగా చిహ్నా. అక్కడనుంచి తూర్పు ముఖమై నడవగా యీశాన్యమూలను సోమయాజులుగారి పేరను వేయించ్చిన కూడలి పెద్దకుంట్ట చింహ్నా."

ఏతాషాంమధ్య వర్తిక్షేత్రం॥ స్వదత్తాద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనం। పరదత్తాపహారేణి స్వదత్తాం నిష్ఫలం భవేత్ । స్వదత్తాంపరదత్తాం వాయోహరేతు వసుంధరాం । షష్టివర్షసహస్రాణి విష్టాయాం జాయతే క్రిమి: ।

ఆన౧౮౧౨ (1812 A.D) సంవ్వత్సరం డి౧౩ తేదీ ఆంగ్గిరస నామ సంవ్వత్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారం.

మైక్రోఫిల్ము నెంబరు : 3,
మె. వాల్యూము : 22
ఫోలియో : 15 B - 16 B.

# 8

# కొండజాగర్ల మూడి

కయిఫియ్యత్తు మవుజే కొండ్డజాగలర్లమూడి, సంతు గుంట్టూరు,
సర్కారు ముత్తుర్జాన్నగరు, తాలూకే చిల్కలూరిపాడు.

గజపతి శింహ్వాసనస్తుడయిన గణపతి మహారాజులుంగారి ప్రధానుడయ్ని గోపరాజు రామంన్నగారు శాలివాహనం ౧౦౬౭ శక (1145 AD) మంధ్ధు బ్రాంహ్మణులకు మిరాశీలు యిచ్చేటప్పుడు యీ గ్రామానకు వుంన్నవవారనే ఆరువేల నియ్యోగులకు ఏకభోగంగా మిరాశి యిచ్చినారు గనుక వారి సంత్తతివారు అనుభవిస్తూ వుంన్నారు. వీరికి వున్న యినాము కు ౦౻౦.

యిప్పుడు మానూరి వెంక్కటకృష్ణనింగారి అధికారం జర్గుతూ వున్నది.

గ్రామగుడి కట్టు ౧౦౪౦౹౦ కి మ్నినహాలు

౦ ౪ ౬ గ్రామకంఠం

౧ మద్దివాని చెరువు

౧ వాగులు, డొంక్కలు, చవుళ్లు—

౦ ౻ ౦ కరణాల యినాము

౨ ౻ ౬ గ్రా తతిమ్మా - ౬౹౬౹౦

కయిఫియ్యతు మొతర్జా :-

ట ౬ డిశంబ్బరు, ఆ. న. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం ఆంగ్గీరస నామ సంవ్వత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం.

మైక్రోఫిల్ము రోలు నెంబరు : 3
మెకంజీ వాల్యూము : 22
ఫోలియో : 60 B.

## ౯

# కొప్పర్రు

కైఫియ్యత్తు మౌజే కొప్పర్రు సంతు నాదెండ్ల, ముతే
వేలూరు, తాలూకా చింత్తపల్లి ముత్తుర్జాంన్నగరు—

యీ గ్రామం పూర్వం నుంచ్చింన్ని కొప్పర్రు అనేపేరు ప్రసిద్ధిగా కల్గివుంన్నది. శాలివాహన శకం ప్రవేశమయిన తర్వాతను కొందరు రాజులు ప్రభుత్వము చేశ్నితర్వాతను యీదేశాలకు అశ్వపతి నరపతి గజపతి అనేవి మూడు సింహాసనాలు యేర్పడెగన్కు గజపతి సింహాసనస్తుడైన గణపతి మహరాజులుంగారు శాలివాహనం ౧౦౫౬ శకం (1134 AD) మొదలుకొని ధర్మవంత్తుడై రాజ్యం చేస్తూవుండ్డే యెడల వీరి దగ్గర మహప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ శకం (1145 AD) అగునేటి రక్తాక్షినామసంవత్సర భాద్రపద బ ౩౦ అంగార్కవారం సూర్యగ్రహణకాలమంద్దు ప్రభువు దగ్గర దానంబట్టి బ్రాహ్మణులకు గ్రామకర్ణీకపు మిరాశీలు నిర్ణయించ్చే యడల యీ కొప్పర్రుకు యజుశ్శాఖాధ్యయనులయిన కొపర్తివారి సంప్రతి ౧ పుణ్యమూర్తివారి సంప్రతి ౧ వెరశి యీరెండు సంప్రతుల ఆరువేలనియ్యోగుల్కు సమభాగములుగా మిరాశీనిర్ణయించ్చినారుగన్కు తదారభ్య యేతద్వంశజులయ్నివారు కర్ణీకం మిరాశీలో నుండియున్నారు.

పయ్ని వ్రాస్ని గణపతి మహారాజులుంగారి పుత్రులయిన కాకతి గణపతి వారుంన్ను అధికారం చేస్ని తర్వాతను వీరి పుత్రులయ్ని కాకతియ్య రుద్రదేవమహరాజులుంగారు శాలివాహనం ౧౦౬౦ శకం (1138 AD) మొదలుకొని ప్రభుత్వం చేస్తూవుండ్డే కాలమంద్దు యీస్థలాన్కు వుత్తరపార్శ్వమంద్దు శివాలయం కట్టించ్చి మల్లేశ్వర స్వామివారనే లింగ మూర్తిని ప్రతిష్ఠచేసినారు.

తదనంత్తరం శా ౧౨౪౧ (1319 AD) లగాయతు రెడ్లు యీదేశములకు ప్రభుత్వానకువచ్చి కొండ్డవీడు మొదలయ్ని నిర్మాణం చేయించే కాలమంద్దు యీస్తలంలో విష్ణుస్తలం లేకుండా వుండెగన్కు పయ్ని వ్రాస్ని మల్లేశ్వర స్వామివారి దేవాలయాన్కు దక్షిణం గ్రామ మధ్యమందు విష్ణుస్తలం కట్టించ్చి యీదేవస్తానాల్కు విశేషమయిన వసతులుచేసి వుత్సవాదులు జరిగించేలాగున కట్టడం చేసినారు

వడ్డె కర్ణాటక ప్రభుత్వములు శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జర్గిన తర్వాతను దేశమునకు మొగలాయి ప్రభుత్వము వచ్చెగన్కు దేశముఖి, దేశపాండ్య, మొదలయ్ని బారాముత సద్ది హోదాలు నిర్ణయించి సర్కారు సముతు బందిలుచేశేటప్పడు యీగ్రామం నాదెండ్ల సముతులో దాఖలుచేసినారు గన్కు సముతు ఆమీలలో లేదు. దేశపాండ్యాల మూలంగ్గా బహుద్నిములు అమాని మాహ్ని‌య్యతు జర్గించినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 A. D.) కొండ్డవీటిశీమ మూడువంట్లుచేశి జమీదార్లకు పంచిపెట్టే యడల యీగ్రామం నాదెండ్ల సముతులో చేరినంద్ను సర్కారు మజుందార్లు అయ్ని

మానూరి వెంకంన్న పంత్తులుంగారి వంట్టులోవచ్చి నాదేండ్ల సముతు చిల్కలూరిపాటి తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు వెంకంన్న పంత్తులుగారు ప్రిభుత్వంచేస్తూవుండగా అర్ధత్రొందరను గురించి యేలూరు వగయిరా తొమ్మిది గ్రామాదులు ముతాచేశి వాశిరెడ్డి పద్మనాభునిగార్కి విక్రియించిరి గన్కు పద్మనాభునిగారు, చంద్రిమౌళినాయుడుగారు, పెదరామలింగంన్నగారు, నర్సంన్నగారు, సూరంన్నగారు, చ్నినర్సంన్నగారు, చ్ని రామలింగంన్నగారు స్న౧౧౭౩ఫసలీ (1763 A. D) వర్కు ప్రిభుత్వంచేస్ని తర్వాతను జగయ్యగారు చినరామలింగన్నగారి తరుణమందు పంభుత్వాన్కువచ్చి స్న౧౧౭౩ ఫసలీ (1 63 A. D.) లగాయతు స్న౧౧౭౫ (1765 A. D.) వర్కు మూడు సంవ్వత్సరములు ప్రిభుత్వం చేశెను.

తదనంతరం రామంన్న గారు స్న౧౧౭౬ ఫసలీ (1766 A. D.) లో ప్రిభుత్వాన్కు వచ్చి సర్కారు జమీదారులయ్ని మాణిక్యారావువారి సావరాల నిమిత్తం గిట్టమి చేతను విస్తరించి కల్తను (కలతను) గురించి తమకు సహయ నిమిత్తమై అద్దంకి శీమ ప్రభువులయ్ని మందపాటి వారి సంస్తానములో సరదాడులలోవున్నషువంటి కమ్మవారు బొల్లెపల్లి మేదర మెట్లవారు, నరహరిగారు, బత్తని శింగరప్పగారు, బత్తిని నర్సంన్నగారు, మేదరమిట్ట గోపంన్నగారు, బొల్లెపల్లి తిరువెంగళప్పగారు, వీరు బహుషాత్రివంతులై యుందురు గన్కు పిలుపించుకొని వీర్కి సరదారీలుయిచ్చి యాభైమంది కమ్మవారితోటి తమకార్యకరామతుల్కు సహయం అయ్యే టట్టుగా నిర్ణయించ్చి యీగ్రామంలో వుండ్డే తమస్తావరముంన్ను శిబ్బందివారి జీతాలకు గ్రామ కట్టుబడిగానుంన్న యేపర్ణరచి వార్ని గ్రామములో కాపురంవుంచ్చి వారిసహయంవల్ల నుంచిన్ని, జయప్రిదులయ్ని సదరహి ఫసలిలగాయతు స్న౧౧౯౨ ఫసలీ (1782 A. D.) వర్కు ప్రిభుత్వంచేసి పయ్నివ్రాస్ని ప్రికారం జర్గించినారు.

తదనంతరం రాజావెంక్కటాద్రి నాయుడుగారు స్న౧౧౯౩ (1783 A. D.)లో ప్రిభుత్వాన్కువచ్చి పైని వ్రాస్ని కమ్మవారికి రామంన్నగారు నిర్ణయించ్చిన్న వసతులు మూడు సంవత్సరములు జర్గించి తదనంత్తరం జరిగించలేదు. స్న౧౨౦౭ ఫసలీ (1797 A. D.) లో (చిన) చ్నియేలూరి ముతా గ్రామాదుల్కు తమతరుపు వ్యవహరస్తుడయ్ని కొలిపాక బ్రిహ్మజీ పరంగా మజ్కూరిలో వుండ్డే మల్లేశ్వరస్వామి వారికి పునః ప్రితిష్ట చేయించ్చి యీదేమునికి నిత్యనైవేద్య దీపారాధనల్కుకు ౧భూమిమాన్యం యిప్పించేవారు మరిన్ని గోపాల స్వామివారికిన్ని పునఃప్రితిష్ట చేయించ్చి నిత్య నైవేద్య దీపారాధనల్కుకు ౧భూమి యిప్పించ్చి ఉభయ దేవస్థానములకు కుచ్చెలు౨యినాంయిప్పించ్చి ప్రిభుత్వం చేస్తూవుండగా స్న౧౨౧౮ ఫసలీ (1808 A D.) లో గోపాలస్వామివారికి పయిని వ్రాశ్ని మేదరమిట్ట గోపన్నగారు గోపాలస్వామివారి ఆలయం శిథిలీకృతంగా వుండగా విప్పించి పునః కట్టించి స్వామివార్ని ప్రితిష్ట చేసినారు. స్న౧౨౨౧ ఫసలీ (1811 A. D.) వర్కు వెంక్కటాద్రి నాయుడుగారు ప్రిభుత్వంచేస్తూ వుంన్నారు.

ది౨౮ఫిబ్రివరి ఆన ౧౮౧౨ సంవత్సరం.

---

మైక్రో ఫిల్ము రోలు నెంబరు : 1
మెకంజీ వాల్యూము : 1,
ఫోలియో : 29 B - 30.

# కోవెలమూడి

**కయిఫియ్యత్తు మౌజే కోవెలమూడి సంతు చేబోౄలు, సర్కారు ముతుౝజాంన్నగరు, తాలూకే చింత్తపల్లి, రాజావాసిరెడ్డి వెంక్కటాద్రినాయుడు బహద్దరు మన్నెసుల్తాను-స్న౧౨౨౨ఫసలీ (1812 A.D.) అంగ్గిరసనామ సంవ్వత్సర ఆశ్వీజ బ౧౦శుక్రవారం ది౨౮ అక్టోబరుఆన౧౮౧౨సంవ్వత్సరం**

యీగ్రామానకు పూర్వం నుంచ్చింన్ని కోవెలమూడి అనేపేరు వుంన్నది. గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు శా౦ ౧౦౫౬ శకం (1134 A D) లగాయతు రాజ్యం చేసేటప్పుడు వీరిదగ్గిర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు ప్రభువుదగ్గిర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు శా ౧౦౬౭ (1145 AD) అగు నేటి రక్తాక్షినామసంవ్వత్సర భాద్రపద బ ౩౦ అంగ్గార్కవారం సూర్య్యగ్రహణ కాలమంద్దు గ్రామకరిణీకపు మిరాశి సన్నదులు వ్రాసియిచ్చె యడల యీ కోవెలమూడికి శుక్లయజుశ్శాఖాధ్యయనులయ్ని చంన్నా ప్రిగడ చంన్నంరాజుకు ఏకభోగంగా మిరాశి యిచ్చినారు.

వడ్డెరెడ్డి కనాౝటక ప్రభుత్వములు శా ౧౫౦౦ (1578 AD) శకంవర్కు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చెగన్కు బారాముతసద్ది హోదాలు యేపౝరచి సర్కారు సముతు బంద్దీలు చేసేయడల యీగ్రామం చేబోౄలు సముతులో దాఖలు చేసి సముతు అమీలు, చౌదరు, దేశపాండ్యాల పరంగ్గా బహుదినములు అమాని మామలియ్యతు జరిగించ్చినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD) కొండవీటి సీమ జమీదారులకు మూడు వంట్లు చేసి పంచ్చిపెట్టే యడల యీగ్రామం వాశిరెడ్డి పద్మనాభుని గారి వంత్తువచ్చి చేబోౄలు సముతు ౨౨ గ్రామాదులలో కలిసి చింత్తపల్లి తాలూకాలో దాఖలు అయినది గన్కు పద్మనాభునింగారు, చంద్రమవుళిగారు, పెదరామలింగ్గన్నగారు, నరసంన్నగారు, సూరంన్నగారు, చ్నిసూరంన్నగారు, చ్నిరామలింగ్గంన్నగారు, జగ్గయ్యగారు, రామంన్నగారు, ప్రభుత్వములు చేశ్ని తరువాతను రాజా వెంక్కటాద్రి నాయుడుగారు ప్రభుత్వం చేస్తూవుంన్నారు.

రిమాకుౝ గ్రామం గుడికట్టు కుచ్చళ్లు ౪౮ కి మ్నిహాలు —

కు. ౦ ౪ ౦ గ్రామ కంఠం

౦ । ౦ మాలపాడు

౿ చెరువులు ౩కి

౦ ౪ ౦ వూరచెర్వు పూర్వం కొంచ్చం వుండగా మజ్కూరి కరణమయ్ని చంన్నా ప్రిగడ అక్కిరాజు తవ్వించ్నిది.

**౯ । ౦ నల్లకుంట్ట పూర్వం వుండ్డబడ్డది తరువాత కొామనెం అచ్చంన్న**

౦ । ౦ గారకుంట్ట పూర్వం వున్నది, తురువాత నూకవరపు వెంక్కంన్న తవ్వించ్నిది.

యినాములు.

౦ ౪ ౦ చేబోౄలులో వున్న నాగేశ్వరస్వామివారికి.

౧ పూర్వం నుంచ్చివుండ్డుకున్నది, చేబోౄలు జంగ్గంమఠస్తుడయిన శంభుడి వరకు పూర్వం నుంచ్చి వుండుకున్న యినాము—

౦ ౪ ౦ మజ్కూరి కరణమయిన చంన్నాప్రగడ అక్కిరాజుకు పూర్వం వాని మేనత్త నన్మడయిన్న యిచ్ని యినాము—

౧ అతని కొడుకు వెంక్కటరాయుడు అనుభవిస్తూవున్నాడు—

౦ । ౦ గాౄమ చర్వ్య నల్ల కుంట—

౦ ౦ ౭ మజ్కూరి కరణమయ్ని చన్నా ప్రగడ అక్కిరాజు వేయించ్ని వనం త్తోట—

౦ । ౦ డొంక్కలు ౨కి

౨ ౪ ౭

తత్తింమ్మా — ౪ ౫ ౮ ౯

యినాములు — ౨ । ౦

గ్కా తత్తింమ్మా ౪ ౩ ౦ ౭

శేరి-౩ ౯ ౪ ౯ సావరం ౪

కయిఫియ్యతు మొతుర్జా తారీఖు సదరు రవానా అంగ్గిరసనామ సంవ్వత్సర మార్గశిర శు ౩ ఆదివారం ది ౭ డిశంబ్బరు ఆన ౧౮౧౨ సంవ్వత్సరం—

---

మైకోౄఫిల్ము రోలునెంబరు : 3
మెకంజీ వాల్యూము : 22
**ఫోలియో: 40 B—41 A.**

13

# గారపాడు

కైఫియ్యత్తు మౌజే గారపాడు సంతు మునుగోడు, తాలూకే చింతపల్లి, సర్కారు ముతుర్జాంన్నగరు, యిలాఖే రాజావాశిరెడ్డి జగంన్నాధబాబు స్న౧౨౨౬ఫసలీ (1817 A.D.)లో యీగ్రామం కరణాలు గారపాటి వెంక్కటనర్సు లక్ష్మయ్యా, శింగరాజు వ్రాయించినది.

పూర్వం యీస్థళమంద్దు విస్తరించ్చి గారచట్లు బలిశి అరణ్యంగ్గా వుంన్నంద్ను యీ అరణ్యం ఛేదించ్చి యిక్కడ గ్రామనిర్మాణం చేసినంద్ను దీనికి గారపాడు అనే నామం వాడికె వచ్చినది. అంద్దుకు దాఖలా యిక్కడ గారచెట్లు విస్తారంగావుండ్డి వుంన్నవి. తదనంత్తరం గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు యీ ఆంధ్రదేశం స్వాధీనం చేస్కుని పృథ్వీరాజ్యం శేయుచుండగాను వీరి మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ శక (1145A. D) మంద్దు ప్రభువుదగ్గిర దానం పట్టి సమస్తమయ్ని నియ్యోగులకు మిరాశి యేర్పరిచేయడల యీ గ్రామం శ్రీవత్సస గోత్రులయ్ని, ఆశ్వలాయన సూత్రులయ్ని నుదవరం వేటమరాజు అనే అతనికి యేకభోగంగ్గా యిచ్చినారు. తదనంత్తరం అనుమకొండ సింహాసనాధీశ్వరుడయ్ని కాకతీయ రుద్రదేవ మహారాజులుంగారి ప్రభుత్వం శాలివాహనశకం ౧౨౪౨ (1320 A·D) వర్కు జర్గిన పిమ్మట రెడ్లు బలవంతులయి యేలినారు. శాలివాహనం ౧౫౦౦ శకం (1578 A.D.) వర్కు వడ్డె రెడ్డి కన్నాటకాలు ప్రభుత్వం జర్గిన మీదట మొగలాయి అమలు వచ్చె గన్కు యీకొండవీటిరెడ్డి శీమ సంతు బంధీలు నిర్ణయించ్చే యడల యీగ్రామం మునుగోడు సంతులో దాఖలుచేసి సముతు చవుదలు, దేశపాండ్యాలు, అమీళ్ల పరంగా అమాని మామ్లియ్యతు జర్గించ్చినారు. స్న౧౧౨౨ ఫసలీ (1712 A·D.)లో కొండ్డవీటి శీమ జమీదాలర్కు పంచ్చిపెట్టే యడల యీగ్రామం మునుగోడు సంత్తులో దాఖలుఅయి వాశిరెడ్డి పద్మనాభునింగారి వంత్తువచ్చినది గన్కు తదారభ్యం పద్మనాభునింగారు, చంద్రమౌళిగారు, చ్నిపద్మనాభునింగారు, నర్సంన్నగారు, పెదరామలింగంన్నగారు, సూరంన్నగారు, చ్నిరామంన్నగారు, జగ్గయ్యగారు, రామంన్నగారు ఆ జమీప్రభుత్వంచేశ్ని మీదట రాజావాశిరెడ్డి వెంక్కటాద్రి నాయుడు బహదరుగారు స్న౧౨౨౫ ఫసలీ(1815A D,) వర్కు ప్రభుత్వం చేశినారు. యిప్పుడు యితని కుమారుడయ్ని వాశిరెడ్డి జగన్నాథబాబుగారు జమీ చేస్తూ వున్నారు. పూర్వం యిది జయ్నిపాడు. యీపాటిమీదనే గ్రామం యేర్పరచినారు. యీవూరినథమ ఆంజ్జనేయులు వుంన్నారు. పూర్వం యీవూరి తూపున విష్ణాలయమున్ను వారి నడ్మ శివాలయముంన్ను వుండెనట. యిప్పుడు ఖిలమైపరంగా పోయివున్నది.

కరణం గారపాటి వెంక్కట నరశింగ్గరాజు అనుమతిన లక్ష్మయ్య వ్రాలు.

---

మైక్రో ఫిల్మ్ రోలునెంబరు : 3
మెకంజీ వాల్యూము : 22
ఫోలియో : 24 B - 26A

# గారపాడు

కైఫియ్యత్తు మౌజే గారపాడు, సంతు గుంట్టూరు, సర్కారు
ముత్తుర్జాంన్నగరు తాలూకే, రాచూరు.

యీగ్రామాన్కు పూర్వంనుంచ్చిన్ని గారపాడు అనేపేరు వుంన్నది. పూర్వం గోపరాజు రామంన్నగారు బ్రాంహ్మణుల్కు గ్రామమిరాశీలు వ్రాయించ్చి యిచ్చెయడల యీగ్రామాన్కు ప్రిథములు భారద్వాజ గోత్రులయ్ని వార్కి యిచ్చినారు.

రెడ్లు ప్రిభుత్వం చేశేటప్పుడు వారితాల్కు అధికారులురావకొండ్డ సూర్యనారాయణ సోమ యాజులు వారు బహుతపః సంపంన్నులుంన్ను బ్రిహ్మ విద్వాంసులుంన్ను అయివుండ్దురుగన్కు యీ గారపాడు వీర్కి అగ్రిహారం యిచ్చినారుగన్కు పయ్ని వ్రాశ్ని సూర్యనారాయణ సోమ యాజులు కుటుంబ్బయుక్తముగా అగ్నిహోత్రిములతో కూడా యీగ్రామంలో ప్రివేశించ్చి గృహనిర్మాణములు చెస్కుని అగ్రిహారం అనుభవిస్తూ యాగాద్యనుష్టాది సత్క్రియలు జర్పు కుంటూ బ్రాంహ్మణుల్కు అన్నదానం చేస్తూ సూర్యనారాయణ సోమయాజులు వీరికొమారు లయ్ని తిరుమల సోమయాజులు వీరికొమారులయ్ని సూరి సోమయాజులు వీరి ఆత్మజులు వీరేశ్వర సోమయాజులు వీరిసుతులు తిరుమల సోమయాజులు వారివర్కు రెడ్డి వడ్డె కర్నాట్క ప్రిభుత్వములు శా ౧౫౦౦శకం (1578 A.D) వరకు అనుభవించినారు. అంత్తట మొగలాయీ ప్రిభుత్వంవచ్చె గన్కు కొండ్డవీటి శీమ సముతు బంద్దీలుచేసే యడల యీగ్రామం గుంట్టూరు సముతులో దాఖలు చేసినారు గన్కు ఆదినములలో పయ్ని వ్రాశ్ని తిరుమల సోమయాజులు కొడుక్కు అయ్ని యజ్ఞనారాయణ సోమయాజులు లౌకికములయంద్దు ప్రివీణులై వుంద్దురు గన్కు హయిదరాబాదు పరయంత్తరంవెళ్లి మల్కి విభురాహిమ్ము మొదలయ్ని పాదుశహాలవారి తాలూకు వ్యవహారస్తులను అనుసరించ్చి సనదు తెచ్చుకొని యజ్ఞనారాయణ సోమయాజులు వీరికొమారు లయ్ని తిరుమల సోమయాజులు మొగలాయి అమలు, స్న౧౧౨౧ ఫసలీ (1711 A. D.) వర్కు అనుభవించ్చినారు.

స్న౧౧౨౨ (1712) A.D. ఫసలీలో కొండ్డవీటిశీమ జమీదార్లకు మూడువంట్లు చేశి పంచ్చిపెట్టే యడల యీగ్రామం రమణయ్య మాణిక్యారాయునింగారి వంత్తువచ్చిన రేపల్లె తాలూకాలో దాఖలు అయ్నిది గన్కురమణయ్యా మాణిక్యారాయునింగారు ప్రభుత్వంచేస్తూ గార పాటి అగ్రహారాన్ని సాలు౧కి పంన్నులు ౫వరహాల చొప్పున శ్రోత్రియం నిర్ణయించ్చి పయ్ని వ్రాశ్ని తిరుమల సోయయాజులు గార్కియిచ్చిన వారై రమణయ్యగారు, మల్లంన్న గారు, శీతన్నగారు, గోపన్నగారు, జంగన్నగారు స్న౧౧౮౨ ఫసలీ (1772 A.D.) వరకు నడపించ్చిరిగన్కు క్రిష్ణసోమయాజులు అనుభవిస్తూ గ్రామాన్కుతూపుర్భాగమంద్దు శివస్తలం కట్టించ్చి గంగాధరస్వామివారనే లింగమూర్త్తిని ప్రితిష్టచేశి నిత్యనైవేద్య దీపారా ధనల్కు కు౧మాన్యం యిచ్చి యీశివాలయాన్కి దక్షిణభాగమంద్దు దిద్దలం కట్టించి శ్రీఆంజ

నేయస్వామివారిని ప్రతిష్టచేశి నిత్యనైవేద్య దీపారాధనుల్కు కు౦౹౦ పాతికె మాన్యం యిపించ్చినారు.

వీరికొమారులయ్ని మల్లేశ్వరదీక్షితులు అనుభవించ్ని తర్వాతను మల్లు దీక్షితుల కొమారులయ్ని వీరావధానులు అనుభవిస్తూ వుండగా పయ్ని వ్రాశ్ని జంగంన్నగారి తమ్ముళ్లయ్ని తిరుపతి రాయునింగారు సదరహిఫసలీ లగాయతు తాలూకా సఖం పంచ్చుకుని ప్రభుత్వంచేశేయడల యీగ్రామం తిరుపతి రాయునింగారి వంట్టులోవచ్చ్నిరాచూరు తాలూకాలో చేర్నిది గన్కు౧౧౯౭ ఫసలీ (1787 A.D.) వర్కు జర్గించినారు. స్న౧౧౯౮ఫసలీ (1788 A.D.)లో మహారాజశ్రీకుంఫిణీవారు గుంట్టూరు సర్కారుకు ప్రభుత్వాన్కువచ్చి మూడు సంవ్వత్సరములు అమానిమామ్లియ్యతుచేశిరి గన్కు అప్పట్లో జమీదారుమభ్యపెట్టి అగ్రహారం జర్గకుండ్డాచేశినారు.

తిరుపతి రాయునింగారు, వీరికుమారులయ్ని అప్పారాయునింగారు, శీతన్నగారు స్న౧౨౦౮ ఫసలీ (1798 A.D.) వర్కు అధికారంచేశ్ని తర్వాతను జంగ్గన్నగారి కొమారులయ్ని భావయ్య మాణిక్యారాయునింగారు స్న౧౨౧౧ఫసలీ (1801 A.D.) వర్కు మూడు సంవ్వత్సరములు ప్రభుత్వంచేశ్ని మీదట కుంఫిణీవారు రాచూరు తాలూకు యీలంవేశినందున్ని రాజామలాంజు వెంకట గుండ్డారాయునింగారు కొనుక్కుని యిదివర్కు ప్రభుత్వంచేస్తూ వున్నారు.

స్న౧౧౯౮ (1788 A.D.) ఫసలీ లగాయతు పయ్ని వ్రాశ్ని అగ్రహారీకుల్కు శోత్రియం జర్గలేదు గన్ను యీజమానులనే కరిణీకములోవుండ్డి గ్రామకుమాయఘ (కమామిసు) మనాయింపు చేసుకుంటూ వున్నారు. ఠిమాకు గ్రామంగుడికట్టు కుచ్చళ్ళు యనభై మూర పగ్గానను౬౪కుంట్టల ప్రాప్తిని అయ్ని కుచ్చళ్ళు-౨౫

కు. ౦ ౹ ౦ గ్రామ కంఠం -

౦ ౹ = వనంతోటలు౨కి -

౦ ౯ ౬ గ్రామాన్కు వుత్తరభాగం అగ్రహారీకుల వనంతోట వ౧కి -

౦ ౯ ౬ ............కునారి కొంమ్మరి అంద్దెలు వనంతోట౧కి...

కు. ౧ ౹ - చర్వులు, కుంట్టలు౫కి -

౦ ౪ ౦ గ్రామ చర్వు అగ్రహారీకులు చేయించి

౦ ౹ ౦ యింప్పాళ్ళపోతన అనే కాపువేయించ్ని చర్వుకు౧కి -

౦ ౯ = కామ్మారు అంద్దెలు చరువుకు౧కి -

౦ ౯ = ముప్పాళ్ళ మూత్తి కుంట్ట వ౧కి -

౦ ౯ — అచార్యుడ కుంట్ట వ౧కి -

౦ ౹ ౦ డొంక్కలు౪కి -

౦ ౹ ౦ వాగులు౨కి -

కు. ౩ ౪ ౦ యినాములు—

౧ ౹ ౦ శ్రీస్వామి వాల౯కు

కు. ౧ శ్రీగంగాధరస్వామి వార్కి-
౦ I ౦ శ్రీఆంజనేయులు -
కు. ౨ యీ అగ్రహారీకులు -
౦ ष ౦ గుంట్టూరుకు వారస్తులయ్ని చక్రవర్తు౯ల నృశింహాచార్ల౯కు
౬ ८ ౬ గ్కాతతింమ్మా ౧౮ш -
కైఫియ్యతు ముత్తుజా -
అంగీరస నామ సంవత్సర కార్తీక బ౹౩ సోమవారం ది ౩...
చ్యరం ఆన ౧౮౧౨ సంవత్సరం)

---

మైక్రో ఫిల్మురోలు నెంబరు : 4
మెకంజీ వాల్యూము : 31
ఫోలియో : 21 B

# గుంటూరు

శ్రీరామ

శుభమస్తు

అవిఘ్నమస్తు-శ్రీశారదాంబా సీవేకలవు దైవనిర్ణయం

జంబ్బూద్వీప విస్తారము

పెదనాగదేవ భట్టు వ్రాశిన ప్రకారము

యీజంబ్బూ వృక్షం మేరువుకు దక్షిణ దిగ్భాగమందున సుదర్శనమంద్దునను ౨౫౦౦ యోజనంబ్బుల వున్నతంగలదు. దాని పండ్లు భూమిమీదను పడి రాలి సారయు శలయేరులు మేరువుకు వుత్తర దిగ్భాగం తిరిగివచ్చును. ఆనీరుపారునంత్త పర్యంత్తం కనకమయి వుండ్డును. యీవృక్షం వేనబరగినది జంబ్బూద్వీపం. యీజంబ్బూ ద్వీపము నవఖండ్డాలు, యీనవఖండ్డాల భూమధ్య ఆమేరువు పారుతు ౧౬౦౦ యోజనాలుౕలోతు యీ మేరువుకు నాలుగు బాదులు బాదుంకి ౧౬౦౦ వేలయేశి యోజనాలు యీమేరువును చుట్టు సముద్రం అంటివున్నది. యెన్మిది పర్వతాలు యివిగాకను అనేకములయ్ను పర్వతాలు వున్నవి. యీపర్వతాలలోను గాచు చుట్టూ లవణ సముద్రము యాకారం బండ్డికంమ్మివలె వుంన్నది. యీమేరువుకు పర్వతాలు వుత్తర దిగ్భాగమంద్దున ప్రథమ పర్వతం హేమకూటం తూర్పు పశ్చిమాలు అంట్టి వుంన్నది. నిడివి యోజనాలు ౮౦౬౦౦ మేరువు హేమకూటం సంద్దు ౮౦౬౫ యోజనాలు యీ హేమకూటానికి వుత్తరదిగ్భాగాన శ్వేత పర్వతము సముద్రాలు తూర్పు పశ్చిమాలు అంట్టి వున్నది. వీధి ౭౦౧౫౦ యోజనాలు. యీ శ్వేతపర్వతాలకు వుత్తర దిగ్భాగానను శృంగ్గపత పర్వతాలు సముద్రాలు అంటివుంన్నవి. నిడుపు ౬౪౩౦౦ యోజనాలు యీశృంగ్గపర్వతం వృత్తసముద్రం సంద్దు ౮౦౭౫ యోజనాలు సందు. యీమేరువు దక్షిణ దిగ్భాగన ముందు ప్రథమ నీటి పర్వతం యీపర్వతానకు ——— దక్షిణ దిగ్భాగానను శ్వేత పర్వతము యీపర్వతానకు ధక్షిణ దిగ్భాగానను హిమవత్పర్వతం యీపర్వతాలు. మూడు సముద్రం అంటి వుండ్డును. మేరువు ఉత్తర దిగ్భాగానను పర్వతాలు పలెనె వెడల్పు నిడుపులు హిమవంతం శేతువు సందు రేఖలు సందులు నిడిపులు సమము యెక్కువ తక్కువలు లేవు. యీమేరువుకు పశ్చిమ దిగ్భాగమందునను మూల్యవంతం పూర్వ దిగ్భాగమునను గంధమాధన పర్వతాలు అందు వుండ్డే యిరుసులవలెను హేమకూట నీలపర్వతాలు అంట్టి వున్నవి. ౩౨౧౫౦ యోజనముల నిడుపులు వీటి తూర్పు పశ్చిమ సముద్రంబుల సందులు౮౦౭౫యోజనాలు వెడల్పుయివె నవఖండాలు, యీఖండాల పేర్లు వుత్తర సముద్రం శృంగవంతం సందు బైరావృతవర్షం అందురు. మేరువు తూర్పుధక్షిణాల పశ్చమలు నాలుగు డిక్కులు పారు యిలావృతవర్షం అంద్దురు. గంధమాధనం తూర్పు సముద్రం సందు భద్రాశ్వకవర్షం అందురు. మేరువు దక్షిణ దిగ్భాగం నీలపర్వతం నిషిత పర్వతం సందు రమణారమాణాకవర్షం అందురు. యీనిషిధ హేమవంతం సంద్దు పారు కింపురుష సర్పం హిమవంత హేతువు సంద్దు

వర్షం అంద్దురు. యిది నవఖండాలు యీభరతఖండమందు వున్న పుణ్యనదులు గంగ్గయు, తుంగభద్రియు, వేత్రావతియు, కష్ణావేణియు, బీమసీథియు, మలినాపహారియు, శారావతియు, చంద్రోభాగయు, చెంన్నయు, యమునయు, దమనయు, రేవయు, కావేరియు, గోదావరియు, నర్మదయు, బాహుదయు, గండకియు, సరయు, ప్రసూతయు, సరస్వతియు, శతద్రుతియు, వితస్తయు, విపాశయు, తామ్రపర్ణియు, నేకామ్రయు, మొదలుగా గల పుణ్యనదులు అనేకంబులు గలవు కుల పర్వతంబ్బులు యేడు గలవు. వాటినామములు మలయ పర్వతం, శక్తివంతం వింధ్యపర్వతం, పూరియాత్ర పర్వతం, మహేంద్ర పర్వతం, మహేంద్రపర్వతం, సిహ్వాగిరి పర్వతం, ఇవియేడ్డు సప్తకుల పర్వతములు పర్వాత్తం మరియు అనేక పర్వాత్తంబ్బులు గలవు. యీ భరత ఖండమందునను భట్టుద్ని దేశంబులు గలవు. వాటినామాంక్కతంబులు పాంచ్చాలి, బబ్బర, మత్య, మగధ, మంగళ, కుళింగ, కుకుమ, కొంక్కణ, త్రికర్త, సాముద్ర, సాల్వ, సూరసేన, సుధేష్ణ, సుంహ్వక, కురూకూరుశ, గౌళ, కౌసల, యవన, సుగంధర, పాండ్రు, శింధు, భెళి, పుళింద్ర, పుండ్రక, పాంథ్య, అభుర, సౌవిద, సౌరాష్ట్ర, మహరాష్ట్ర, విదేహ, విదర్భ, ద్రొవిళ, దశార్ణవ, కర్ణాట, అంగ, వంగ, మరాట, పరాట, వాట, భోట బ్రాంప్లోహిక బమాధాన, కిరాత, కేకయ, అశ్మంతక, గాంధారా, కాంభోజ, కేరళ, కాశ్మీర, భార్జిర, కుంతల, అవంతి, యివి చప్పంన్న దేశంబులు గలవు. యీజంబూ ద్వీపం ఆరుగురు చక్రవర్తులు. పదహారుగురు రాజులు యేలిరి. యీజంబూద్వీపముకంటేను రెట్టియై వకటి కూకటి ధనధాన్య సంపదలు గలిగి వుండును. సప్తద్వీపంబులు లవణా ఇక్షు సురాసర్పిద ధీక్షీర శుద్ధోదకంబులనెడి సప్తసముద్రంబులు, ద్వీపాలు జంబూద్వీప, ప్లక్షద్వీప, శాల్మలద్వీప, కుశద్వీప, కుశల ద్వీప, క్రౌంచ్యద్వీప, శాఖద్వీప, పుష్కరద్వీపంబులు పయిన ఆరు ద్వీపాలు రెట్టియై ఒకటొక్కటిక్కంటె సస్యసంపదలు కలిగి వుండును. యీజంబూ ద్వీపముకుచుట్టు వలయంబందివలె వుండును. యీరీతిన భూనినయం జంబ్బూ ద్వీపంబు మహామ్మేరువు భూమధ్యమంపున కేతుమాలతషణా నిడుపు ౧౬౧౫౦ యోజనంబుల వెడల్పు ౩౨౧౫౦ యోజనంబులు శ్వేతువు...శృంగవరం శ్వేత పర్వతం-హేమకూటం నిషిద పర్వతం హిమవంతం భద్రాశ్వక వర్షం; నిడుపు ౧౬౧౫౦యోజనంబులు వెడల్పు ౩౨౧౫౦ యోజనంబులున్న యిలావృతవర్షం నిడుపు ౩౨౩౦౦ వెడల్పు ౩౨౧౫౦ మేరువు హేమ ౧౬౦౦౦ జయన నాగభొట్టువ్రాశ్ని శీమామూలదండ కపిలె ప్రకారం కలియుగప్రవేశం ప్రభవ సంవత్సర చైత్ర శు ౧ నాడు ౧౩ ఘడియలు మీదటను యీభూమి యేలికెరాజులు దర్శప్రతిపాలనంయేలినరాజులు ముక్కంటి గనకను పరీక్షిత్తు మహారాజు ౬౦ జనమేజయుడు ౫౦ శంఖశతానీకులు ౧౦ వీరుపాండు సంతితి నూరు సంవ్వత్సరంబులు యేలిరి. అటుతర్వాతను అంబరీష మహారాజు ౨౫౦ సంవ్వత్సరములు యేలెను. భల్లాణరాజు ౧౮౪ శూద్రక మహారాజు ౧౮౨ విష్ణువర్ధనుడు ౧౮౩ చంద్రగుప్తమహారాజు ౧౮౧ తెనుగు గిజ్జడు ౧౦౦ యుధిష్టిర శకవత్సరంబులు ౧౮౧౮౦ సంవ్వత్సరములు నడిచినవి. అటుతర్వాతను విక్రమార్క శక వర్షంబులు ౨౦౦౦ అటుతర్వాతను శాలివాహన శకవర్షంబులు అయిన యీ శాలివాహనుడు పంచ్చమీ శాబ్దంబులు యేలెను. ౨౫ భోజరాజు ౧౦౮ అగునేటి వెన్క - వగిథనపర్మ అబ్జంబులు ౧౨౫ కోటి కేతు మహారాజు ౧౨౦ నీలకంఠమహారాజు ౧౩౦ భోజరాజు ౧౨౦ యవన భోజుడు ప్రతాపరుద్రుడు యీముక్కంటి నుంచి ధర్మపరిపాలను లేవాయెను. యుగ

ధర్మం సడలెను. యిటుతర్వాతను ద్వాదశాబ్దంబులు క్షామం తగిలెను. యిటుతర్వాతను జనపతి విశ్వంభరుడు ద్వాదశవత్సరంబులు ప్రతిపాలన చేశి యేలెను.

పాండురాజు పరలోకగతుడయ్యే వర్కు ధర్మరాజుకు అయిన సంవత్సరంబులు ౧౬ అటుతర్వాతను శతశృంగపర్వతాననుంచి హస్తినాపురం వచ్చి కృపాచార్యులు, శిక్షవిద్యలు నాలుగు సంవత్సరంబులు (౪) అటుతర్వాతను కుంభసంభవుని దగ్గిర ధనుర్విద్యలు అయిధు సంవత్సరంబులు (౫) అటుతర్వాతను ధృతరాష్ట్రుని దగ్గిరను, యువరాజ్యంచేశి పదమూడు సంవ్వత్సరంబులు వుండెను. అటుతర్వాతను కారణావతారంబున వకసంవత్సరం లక్కగృహం యంద్దు వుండెను. అటుతర్వాతను అయిదుసంవత్సరంబులు విప్రవేషానను యేకచక్రపురంబున వుండెను. అటుతర్వాతను వివాహంఅయి ద్రుపదరాజు యింటను వకసంవత్సరం వుండెను. అటుతర్వాతను తిరిగి అస్తినాపురంబున అయిదు సంవత్సరంబులు యువరాజ్యం చేశెను. అటు తర్వాతను యింద్రప్రస్థపురంబున యిరువైనాలుగు సంవత్సరములు తండ్రిభాగం రాజ్యంచేశి రాజసూయ యాగంచేశెను. అటుతర్వాతను వకసంవత్సరమునకు జూదంవాడెను. అటుతర్వాతను పంన్నెండు సంవత్సరములు ద్వయితమందు వుండెను. వనవాసము అటుతర్వాతను వక సంవత్సరం విరాటరాజు యింటను కంకుభట్టు నామం చాతను అజ్ఞాతవాసం చేతసు వుండెను. అటుతర్వాతను ఖరనామసంవత్సర కార్తీకమాసమున కృష్ణపక్షమున అమావాస్యను భారతయుద్ధం ఆయెను. భీష్ముడు పదిదినములు ద్రోణుడు ఆరుదినములు కర్ణుడు రెండ్డు దినముల్కు శల్యుడు దుర్యోధనాధులు వకపగలు రాత్రి యుద్ధంచేశి మడిశి తదనంతరమందునను ౩౫ ముప్పైఅయిదు సంవత్సరములు యేకరాజ్యాభిషిక్తుడై రాజ్యంబు చేసెను. యితడు జననమయి ౧౨౫ యేండ్లు బ్రతికి ప్రభవ సంవత్సర చైత్ర శు ౧ నాడు ౧౩ ఘడియలమీదను పుణ్యం పాపలు పాపం మూడుపాళ్లు అయి కలియుగం నాలుగు లక్షలుంన్నూ ముప్పయి రెండ్డువేల యేండ్లున్నూ నడువవలెను గనుకను కలియుగ ప్రవేశం ఆయను అని పరిక్షిత్తును పట్టంగట్టి రాజ్యాభిషిక్తుంన్ని చేశి కృపాచార్యులను ప్రధానత్వం వుంచి యీధర్మరాజు స్వరాగమునుకై తంమ్ములు నలుగురు ద్రౌపదీ సమేతుండైత.............అటుతర్వాతను పరీక్షిత్తు ౬౦ సంవ్వత్సరములు కలి పురుషుంణ్ని కొట్టి ద్వాపరధర్మం నడిపి శృంగ్గి శాపంచేతను తక్షక దంష్ట్రమయి (Folio 4B) పరలోకగతుండాయెను. అటుతర్వాతను యీపరీక్షిత్తుకుమారుడు జనమేజయుడు ౩౦ సంవ్వత్స రంబ్బులుచేశి ధర్మపాలనచేశి సర్పయాగం చ్చేశి పరలోకగతుడాయెను. యీ జనమేజయుని కుమాండ్లు శంఖ్కు శతానీకులు అనేటివారు పదిసంవత్సరంబ్బులు యేలి ధర్మప్రతిపాలనలుచేశి పరలోకగతులయిరి. యీనలుగురు కలిగొట్టివేశి ద్వాపరధర్మం నడిపింన్చిరి. ౧౦౦ నూరు సంవ్వత్సరంబ్బులు పాండుసంత్తతి నడిపించిరి. యిటు యివుతల ధర్మప్రతిహాలనం నడిపింన్చిరి ——————దీర్ఘాయువులయి యేలిన రాజులు అంబ్బరీష మహారాజులు ౨౫౦ సంవత్సరంబ్బులు యేలెను. అటుతర్వాతను భల్లాణమహారాజు ౧౮౪ సంవ్వత్సరములు యేలెను. అటుతర్వాతను శూద్రకమహారాజు ౧౮౨ సంవ్వత్సరంబులు యేలెను. అటుతర్వాతను విష్ణువర్ధనుడు ౧౮౩ సంవత్సరంబులు యేలెను. అటుతర్వాతను చంద్రగుప్తమహారాజు ౧౮౧ సంవ్వత్స రంబులు యేలెను. తెనుగుబిజ్జడు ౧౦౦ నూరు సంవ్వత్సరంములు యేలెను. వీరు పద్ధుకు ౧౧౮౦ షంవత్సరంబులు యుధిష్ఠిరశకవర్షంబులు నడిచెను. ద్వాపరమందును ౩౫ సంవత్సరంబులు నడిచ్చెను. యీ రెండ్డు యుగములన్ను యుథిష్ఠిర శకవర్షంబులు ౧౨౧౫ నడిచెను. అటుతర్వాతన్ను

యుధిష్ఠిరశకవర్షంబ్బులు విక్రమార్క్కుడు పుట్టినాడు. —య్యకను విక్రమార్క్క శకవర్షంబులు నడిపించుకొనెను. ౨౦౦౦ సంవ్వత్సరములు నడిచెను. యీవరుకు విక్రమార్క్క యుధిష్ఠిర శక వర్షాలు ౩౧౮౦ నడిచెను. యిటుతర్వాతను శాలివాహనుడు పుట్టి విక్రమార్క్కుణ్ని గొట్టివేశి శాలివాహన శకవర్షంబ్బులు నడిపించ్చుకొని పంచవింశతివర్షంబ్బులు యేలి పరలోకగతుడాయెను. యీశాలివాహనశక వరుషంబ్బులు ధర్మప్రతిపాలనచేశి చినుకుతులా మెత్తగాను యింద్రకీలాద్రి కనకవర్షం కురిపించెను. అది మాధవవర్మ నిక్షేప ఆయెను. ఆటుతర్వాత కొట్టకేతు మహారాజు ౧౨౦ సంవత్సరంబ్బులు ఆటుతర్వాతను నీలకంఠమహారాజు ౧౩౦ సంవత్సరంబులు ఆటుతర్వాతను భోజమహారాజు ౧౨౪ సంవత్సరంబ్బులు ఆటుతర్వాతను యవన భోజుడు ౧౨౦ సంవ్వత్సరంబ్బులు యీఆరుగురు రాజులు ౬౨౬ సంవ్వత్సరంబులు ధర్మం నడిచి ఆటుతర్వాత ముక్కంట్టి అంద్దురు. యితనిని ఓరుగంటి ప్రతాప రుద్రుడందురు. యీముక్కంటి ౮౮ సంవ్వత్సరంబులు యేలెను. జయన సంహ్వారంబు చేశెను. దనకును ధర్మ పరిపాలనలు తప్పెను. కలిమి యిచ్చెను. అల్పఆయువులు వేదశాస్త్రులు పాటించక నుండెను. ......(మును)లు శపించ్చిరి గన్కను వాక్యందులు తప్పెను. కలహించెను. అశ్వపతి, గజపతి, నరపతి రాజులు ముగ్గురురాజులు వేయివేలు సంవ్వత్సరంబులు యేలగలవారలు. స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవర్షంబ్బులు ౮౩౬ అగు నేటి దుంద్దుభి సంవ్వత్సరమంద్దు యీ ప్రతాపరుద్రుడు పరరాజుచేతను పట్టుబడును. కలియుగ సంవ్వత్సరంబ్బులు నాలుగువేల పదహారు ముక్కంటి యేలి పొయ్యేవర్క్క శాలివాహనశక వర్షంబ్బులు ౮౪౦ (918 AD) గ్కాచాకి ౧౬౦౮ అగు నేటి క్షయవరుకు ౯౯౬ కి యీవెన్కను యేలిన రాజులు రాజులేని రాష్ట్రం ౧౨ సంవ్వత్సరంబులున్ను ద్వాదశవర్షక్షామము వెన్కు అశ్వపతులు గజపతులు నరపతులు యేలుబడి మధ్యదేశం తూర్పు గజపతిరాజ్యాలు ౧౮ దక్షిణ పశ్చిమ వుత్తరరాజ్యాలు నరపతులు ౧౮ అశ్వపతులు వుత్తరరాజ్యాలు ౧౮ కూడా రాజ్యాలు ౫౬ కిమధ్యదేశం ౯౯౯కి గజపతి వారు వీరిని మిర్యాలవారు అంద్దురు. వీరుంవుండే రాజులు జగదేవు జగపతి ౪౦ నారాయణ దేవు ౩౦ విశ్వంభరదేవు ౧౨ యితని కొమారుడు గణపతిదేవు ౫౮ యితని యేలుబడిని నియ్యోగులకు మిరాశీలుయిచ్చిరి. వీండ్లవారు అనుముకొండ్డనుంచ్చి వచ్చిరి. పంటరెడ్లువీరిని దొంతావారు అంద్దురు. యీగణపతివారి దేశం ఆక్రమించ్చిరి. యీదొంతా అల్లిరెడ్డి కుమారుడు పోలయ్య వేమన్న ౩౨ యిద్దరు. అంన్నవేమంన్న ౩౦ అంన్నవేమంన్న ౧౨ గొమరగిరి రెడ్డి ౧౪ కోమటి వేమంన్న గృహరాజు మేడ గట్టించ్చి ౧౮ రాజు వేమన ౪—యీరాజు వేమన్న పురిటిపంన్ను పోయిలపంన్ను శిశాలపంన్నులు కల్పించ్చి దుర్మార్గనడతలు నడచినంద్ను పొడచి చంపిరి. యితనిచావుతో నూరు సంవ్వత్సరములు యేలిరి. యితనితో ఆర్గురు యేలిరి కుదురు నష్టించ్చెను. యిటుతర్వాత కృష్ణదేవరాయలు యేలుచూవుండ్డి రెడ్లు వారు గజపతివారి దేశం ఆక్రమించ్చి యేలిన దేశాలు తాను ఆక్రమించ్చి కర్నాటకం కిందకల్పుకొని కొండ్డవీడు కొండ్డపల్లెలు సాధించియేలెను. తిర్గి గజపతివారు ముచిద గజపతి అని అతడు తిర్గి ఆక్రమించ్చి ౫౨ సంవ్వత్సరాలు యేలుచూ వుండగాను యీకృష్ణదేవరాయలుగారి గృహనామం సంపుటవారు అంద్దురు. శంగొలవారు అందురు. యితడు దళంచేస్కుని కొండ్డవీడు కొండపల్లిలు సాధించ్చి గజపతివారి దేశం కొల్లబుచ్చి గజపతివారి మీదనూ ముట్టడి వేశినంత్తలో గజపతితన కూతురిని తమబిరుదులను యిచ్చిరి గన్కను శింహ్వాద్రి పొట్నూరి దగ్గరను శిలా స్తంభాలు నిల్పి గజపతి

బిడ్డ పెండ్లాడి తులాభారంత్తూగి శీమలు కర్ణాటకం కింద్దకల్పి వినికొండ్డ బెల్లంకొండ్డలు పరగణాలుచేశి కొండ్డవీడు హవేలీ ౬౦౦ గ్రామదులువుంచ్చి ౫౮ సంవ్వత్సరాలు యేలిచనెను.

ఆటుతర్వాతను రామదేవరాయలు ౧౫ సంవత్సరములు యేలెను. అల్లుడు రామరాజు ౧౨ సంవత్సరాలు లాంగ్గూలగజపతి ౩౮ సంవ్వత్సరములు నరశింగ్గరాయలుని జటామారి మాగరాజు ౩౫ సదాశివరాయలు ౪౦ ఆటుతర్వాతను అశ్వపతులు యేలిరి.

ఆదిని మీజా౯ ౪౦ సులతాను ౪౮ బాహ్లిమల్కా ౫ ముక్కంటి ముల్కా ౪౦ విభురాం ౪౫ ఖుతుపుశా ౫౮ సులతానబ్దుల్లా ౫౫ తానేశా ౧౨ సంవ్వత్సరములు వీరు యీరాజ్యములు యేలినారు. భావనగరం యీరాజ్యాలు యేలెను. అవురంగ్గు యేలెను. యేడు సంవ్వత్సరాలు విజాపురి సాధించ్చి అల్లియేడుఖాను యాడాది గోలకొండ్డ సాధించ్చి తానీశాను పట్టుకపొయెను. రాయలవారికి గజపతివారికి దళపరం లేదాయను. రాజ్యాలు అవురంగ్గువారికే భవు పన్ను పాచావు అనిరి. యీవెన్కరాజులను దస్తరం శిద్దంన్న అక్కంన్న మాదంన్నగారి మేనల్లుడు వ్రాయించ్చిన ప్రకారము-పూర్వవృత్తాంతము.

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబ్బులు ౧౨౫౦ (1328 AD) అగునేటి నలనామసంవ్వత్సరముకు జయిన నాగదేవభట్టువ్రాశ్ని దండ్డకవిలె ప్రకారము-యీప్రకారం రుద్రుడు యేలుబడి వృత్తాంత్తము యీ పతాపరుద్రుడు త్రినెత్రుడు గన్ను ముక్కంటి అనిరి. రుద్రహంశగన్నను కనుప్రతాపరుద్రుడనినారు గన్నను ప్రతాపరుద్రనిరి. యీప్రతాపరుద్రుడుధరణికోట బెట్టించి యీధరణికోట కాడ కాపురంవుండ్డి యీకొండ్డవీటి శీమలు ౧౪ యీకొండ్డవీటి కింద్దను చెల్లెశీమలు అద్దంకిశీమ గ్రామాలు ౫౫ అమ్మనమోలు ౫౫ కంద్దుకూరు శీమగ్రామాలు ౬౫ నెల్లూరు శీమ గ్రామాదలు ౫౦ వుదయగిరిశీమ ౮౦ చుండ్డిశీమ ౪౪ పొదిలె శీమ ౬౬ కూరెల్లశీమ ౫౮ కొటిశీమ ౬౦ దూపాటిశీమ ౩౬౦ నాగార్జునకొండ్డ శీమ ౧౫౦కి మాచెర్లసంత్తు ౬౪ క్కారెంపూడి సంత్తు ౧౪ గురజాలసంత్తు ౧౬ తమ్మురుగోగెళ్లశీమ ౪౪ పూర్వవృత్తాంత్తం.

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబ్బులు (1328 AD) అగునేటి నల నామ సంవ్వత్సరానకు జయిన నాగదేవభట్టు వ్రాశిన దండ్డకవిలె ప్రకారం కలియుగ ప్రమాణ ములు ౪౩౨౦౦౦ ప్రతాపరుద్రుడుయేలే వరకు యీభూమి యేలినరాజులు ఆది పరీక్షిత్తు షష్టి వర్షంబులు యేలెను. అటువెన్కను జనమేజయుడు త్రిదశాబ్దంలు యేలెను. ఆవెన్క శంఖశతానీకులు దశవర్షంబులు యేలిరి. ఆవెన్క భల్లాణరాజు నూటయెనుబదినాలుగు సంవ్వత్సరాలు యేలెను. ఆవెన్కను శూద్రక మహారాజు నూటయెనుబదిరెండ్డు సంవ్వత్సరంబ్బులు యేలెను. అటువెన్కను విష్ణు వర్ధనుండు యేలెను. నూటయెనుబదిమూడు సంవ్వత్సరంబ్బులు-ఆటు వెన్కను చంద్రగుప్త మహారాజు నూటఅరువైయెనిమిది వర్షంబులు యేలెను. ఆటువెన్కను విక్రమార్కుండును రెండువేలయెండ్లు యేలెను. అటువెన్క శాలివాహనుండు పంచ వింశతి వర్షంబ్బులు యేలెను. అటువెన్కను భోజరాజు నూటయెనిమిది సంవ్వత్సరంబులు యేలెను. ఆటువెన్కను మాధవవర్మ నూటయిరువది యేను సంవ్వత్సరంబ్బులు యేలి చినుకు తమెత్తు కనక వర్షం కురియించ్చెను. బెజవాడకు అటువెన్క కోటకేతమహారాజు నూటయిరువై వర్షంబులు యేలెను. అటువెనుకను నీలకంఠమహారాజు నూటముప్పై ఆయనంబ్బులు యేలెను.

అటువెన్కను చోళమహారాజు నూటయిరువై నాలుగు సంవ్వత్సరంబ్బులు యేలెను. అటువెన్కను యవనభోజుండు నూటయిరువై సంవత్సరంబ్బులు యేలెను. యీప్రతాపరుద్రుడు యెనభై యెనిమిది యేండ్లు యేలెను. యీప్రతాపరుద్రుడు కలియుగం ౩౬౦౦ సంవ్వత్సరంబులు యేలెను. మీవట దుంద్దుభినామ సంవ్వత్సరమందునను పట్టుబడెను. పరరాజు చాతను యీ ప్రతాపరుద్రుడి యేలుబడి వృత్తాంతము. యీప్రతాపరుద్రుడు త్రినేత్రుడుగన్క ముక్కంట్టి అనిరి. రుద్రాంశముగన్క ప్రతాపరుద్రుడు అని నామముగనుక ప్రతాపరుద్రుడనిరి. మూడు కన్నులు గన్కను ముక్కంట్టి అనిరి. యీప్రతాపరుద్రుడు ధరణికోట బెట్టించి యీధరణికోట లోను కాపురం వుండ్డి యీనాటి కొండ్డవీటి శీమలు ౧౪ యీకొండ్డవీటి శీమకింద్ద చెల్లెశీమలు అద్దంకిశీమగ్రామాదులు ౫౫ అంమ్మనమోలు ౫౫ కంద్దుకూరు శీమ ౬౫ నెల్లూరు శీమ ౧౫౦ వుదయగిరిశీమ ౮౦ ఖండ్డిశీమ ౪౪ పొదిలెశీమ ౬౬ మారెడ్లశీమ ౫౮ కోటశీమ ౬౦ దూపాటి శీమ ౩౬౦ నాగార్జునకొండ శీమపుగ్రామాదులు ౧౫౦ కి మోచర్ల అరువయినాలుగు క్కారెం పూడి ౧౫ గురజాల ౧౬ దముడుగోడు ౧౨ త్రంగ్గెడ ౪౪ యీఅయిదున్ను నాగార్జుని కొండ శీమ వలినాడు అందురు. వినుకొండ్డశీమ ౨౨౫ బెల్లంకొండ్డశీమ ౧౦౦ కొండవీటిహవేలీ ౫౮౦ యీపద్నాలుగు సంతులు యిప్రతాపరుద్రుడు యేలెను అన్నిన్ని ధరణికోట బైటనుంచ్చి కాపురం వుండ్డి యేలెను. అటుతరువాతను వోరుగల్లు దుర్గం కట్టించ్చి ఓరుగంటిలోనువుండి తదనంత్తరమందునను పాలకురికి సోమనారాధ్యులు వోరుగంట్టికి ప్రతాప దర్శనానకు వచ్చె గన్కను ఆసోమనారాధ్యులమహత్తు చూడవలెనని గవిని దగ్గిరను దర్శనానకు రాకుండ్డా నిల్కడ చేయించ్చె గన్కను ఆసోమనారాధ్యులు ఆక్కడ తనయందు శివస్వరూపం. వుండచూపె గన్కను ఆ ప్రతాపరుద్రుడు తానేవచ్చి ఆసోమనారాధ్యుల యందు శివస్వరూపంచూచి అపరాధ క్షమ చెయ్యుమని వేడి సోమనారాధ్యులను గురుస్తానం చేసుకొనెను. యీప్రతాపరుద్రుడు రుద్ర సంఖ్యగ్రహాలకు అగ్రహారాలు యిచ్చెను.

శ్లో॥ దదౌధరణి కోటాఖ్యం బ్రహ్మ ప్రీత్యావురం ముదా ।
చంద్రార్ధమకుట ప్రీత్యాచంద్ర వోలిపురంద్దదౌ॥
కేశవర్షణ బుధ్యా వైదదావెషు పురంధువి ॥
సోమనారాధ్య గురవే పిడపర్తిపురం దదౌ ।
యేవంప్రతాపరుద్రాఖ్యోక్ృతవాన్ రుద్రసంఖ్యయా ।
ఆదౌ ప్రతాపరుద్రాఖ్య భూపాలో ధర్మపూర్వకం ।
సప్తర్షిం సంఖ్యయా గ్రామాన్ దదౌసప్తద్విమన్మనాం ॥

యివి పగకొండ్డుగ్రామాలు ప్రతాపరుద్రుడు యిచ్చిన అగ్రహారం. యివి ముక్కంటి దత్తూరు అందురు. ధరణికోట అమరేశ్వరున్కి బ్రంహ్మస్థానంగాను యిచ్చెనూ శివస్థానంగాను చందవోలు లింగోద్భవునకు యిచ్చెను. విష్ణుస్థానంగా పెదచెరుకూరు త్రివిక్రమస్వామి వార్కి యిచ్చెను. గురుస్థానంగ్గాను పాలకురికి సోమనారాధ్యులకు పెదపర్రు యిచ్చెనూ. యీసోమనారాధ్యులు సోమేశ్వర నామాంక్కితంగ్గా లింగ్గాంని చేయించ్చి ప్రతిష్టచేశి సోమేశ్వరునికి పింట్టు పిట్టుచేశి నైవేద్యంగ్గాను కట్టడిచేశి పిట్టుసోమేశ్వరుడని నామాంక్కితంచేశి సోమనారాధ్యులు పెదపర్రు సోమేశ్వరున్కి యిచ్చి దేవాలయం కట్టించెను. సప్తర్షి సంఖ్యగాను యిచ్చిన గ్రామాదులు విశ్వామిత్రస్థానంగ్గాను కార్న్యాలయిచ్చెను. భరద్వాజస్థానంగ్గాను సొలస

మలవారు అందురు. బుండపాటివారికి బంధువుడై వుండి వచ్చె గనుకను యీకొల్లిపర బొండపాటి వారు గౌతమ గోత్రులు వీరి యింట్లో చిన్నదాన్ని యీముక్కామంగ్యాయ అని వారిని యిచ్చి వివాహంచేశి తమ భాగంలోను పరక కరిణీకం యిచ్చెను. బొడపాటి వెంగన అనే అతడు కొల్కలూరు కౌండిన్య గోత్రుడైన గోపరాజు గోపయ అనే ఆతన్కి మేనల్లుడైన భరితెపూడి కొండయ అనే అతనికి కాశ్యప గోత్రుడు వీన్కి యీ గోపయ కుమార్తెను యిచ్చి వివాహంచే. వీసకరిణీకం తన భాగంలోను యిచ్చెను. మోదుకూరు అర్వాలు హస్తకులయ్నివారు వసిష్ఠ గోత్రులు వీరిని అడిదెపీటి వారు అందురు. తెలగాణ్యులు యీ అడిదెపీటిశెట్లయ అనే అతడు తన మేనల్లుడైన విశ్వామిత్ర గోత్రుడైన మాదగుంట గుర్వాయ అనే అతనికి చిన్నదాన్ని యిచ్చి వీసం తనభాగంలోను యిచ్చెను. కౌండిన్య గోత్రుడైన కాటూరు మంత్రియ కొన్న నందిగామ పెదముక్కెన చింతలపూడి యీ మూడు గ్రామాదులలోను యీ మంత్రిరాజు నర్సయ్య అనే అతడు భారద్వాజ గోత్రుడైన మరిగెనపూడి అక్కయ అనే అతనికి తన కుమార్తెను యిచ్చి వివాహంచేశి యీ మూడు గ్రామాదులలోను తన యాకభాగంలోను పాతికె యిచ్చి ముప్పాతికె చేసుకొనెను. న్ముత్రతారు వెలనాడు భారద్వాజ గోత్రులను సంప్రతి ౧ వీరిని బంధువులు యితన్కి మేనల్లుడు సాయిఖానుడు గోత్రుడైన మాచిరాజు యీ గంగరాజు కుమార్తెను సాయింఖానస గోత్రుడైన బాపయ అనే అతన్కి యిచ్చి పాతికె తన యాక భాగంలోను యిచ్చెను. నారాయణపురం బేతపూడిలో యీ రెండు గ్రామాదులు పాకనాడు బల్లికుర్వపాడు అందరు యీబల్లికుర్వాయ దివాకరుని కుమార్తె చుట్టకాండ్లతో జగడం వుండ గాను చిన్నదానికి వివాహంగాక వుండగాను నాదెండ్ల అన్నాపెగడవారు శఠమర్షణ గోత్రులు యీ అన్నా పెగడ వెంకన్న అనే అతనికియిచ్చి వివాహంచేశి తన యేకభాగమయిన నారాయణ పురం బేతపూండ్లలోను పరామిరాశి యిచ్చెను. (యిక్కడను మాత్ర ఛిన్నం) కొరప్రాడు సంప్రతులు ౨ కి పాకనాడు శ్రీవత్స గోత్రులు శివదేవునివారి సంప్రతి యిచ్చి ప్రథములునే తనవారు అనేటివారు కాశ్యప గోత్రులు సంప్రతి ౧ న్ని యీ కేతన ప్రభాకరయ అనే అతడు యీమంత్రిరాజు అనే అతడు నందిగామ, భీమవరం చిలుకూరుకొనెగన్కను యీమంత్రిరాజుకు ఆరూరి తనభాగం అమ్మజూపె గనుకను శివదేవుని త్రిపురయ అనే భాగస్థుడు నేను సంప్రతిని వుండి పరాయికి నేను యియ్యను అని తన బంధువుడు కంపెపూడికరిణీకం దొడ్డవాడు బల్లికర్వ తిమ్మరాజు ఆత్రిపురరాజు విచారించి అకొరప్రాటి కేతనవారి సంప్రతి ౧౦౦ వరహాలకు క్రియం పుచ్చుకొని యీ తిమ్మరాజు సమత్రిపుర రాజ్కు సగం సంప్రతి పుచ్చుకొనిరి. సామతారమల్లపరాజు అని అతడు భారద్వాజ గోత్రుడు త్రిపురరాజుకు బంధువుడు గనుకను త్రిపురరాజు తనకొన్న సంప్రతి అర్థం పాతికెగ ౨౦ వరహాలకు ఆపొంతలూరి మల్లప రాజుకు యిచ్చెను. యీ బల్లికుర్వ తింమ్మరాజు తాను పుచ్చుకొన్న సగం సంప్రతి ఆ సాతు లూరి మల్లయ్యకు యిరవై వరహాలకు యిచ్చి కట్టెంపూడికి చెర్వు వేయించెను. యీకొరప్రాటికి శివదేవుని త్రిపురయ సంప్రతి పాతికె, సాతులూరు మల్లపరాజు అర్థసంప్రతి యీ బల్లి కుర్వతిమ్మరాజు పాతికె కొరప్రాడు తనవారి సంప్రతి యీరీతున క్రయానకు అంమ్ముకొనిరి యీ ప్రభాకరయ తనజ్ఞాతి మల్లయ్య అనేఅతణ్ణి కలుపుకొని పెదపణివెరపు సంప్రతి చిట్లూరి కరణం భారద్వాజ గోత్రుడు తమకు బంధువుడు గనుకను కొండ చినముక్కెన తనకు అనే ప్రథమున్కి తన సంప్రతిలోను ముప్పాతికె భాగం ౫ వరహాలకు అంమ్మి పాతికె భాగం

తమకు పంచుకొనిరి. లగడపాడు కేతనవారికి ఏక సంప్రతిగను తమబంధువులు ఆలూరి రంగయ అనే అతనికి ౮౦ అమ్ముకొనిరి. చినముక్కైన తమది ఏక సంప్రతి గనుక గొరిజెవోలు రంగరాజు అనే ప్రథమున్ని క్రియం ౮౦ వరహాలకు అమ్ముకొని యీ కేతరాజు ప్రభాకరమల్లయ్య యిద్దరు కొణిదెంబాక నారపరాజు ఆపెదముక్కైన యీ చింతలపూడింన్ని ౨న్ను తమకు యేక సంప్రతి గనుకను కౌండిన్య గోత్రుడైన కాటూరి మంత్రిరాజుకు అమ్మి పెదముక్కైన ౮౦ అతడు వీరు కలసి దేశాంతరులు అయిరి. దిడుగు తుమ్మవరాలు ౨ న్ను భారద్వాజ గోత్రులు బొమ్మకంటి వారు పాతికె సంఖ్యాయనస గోత్రులయిన మాదిరాజువారు పాతికె, కౌశిక గోత్రులయ్ని కటకూరివారు పాతికె, ధూళిమెట్టవారు గౌతమ గోత్రులు పాతికె యీనాలుగు తెగలవారు వెలనాడు వీరు అనుభవిస్తూవుండి తదనంతరమందునను యీరౌద్రి సప్తకమందు నిర్వహించలేక తడుగుతంమ్మవరాలున్ను యీ కటుకూరివారున్ను ధూళిమెట్ట అన్నంరాజు వారు తమ భాగము ౨ రెండు పాతికెలున్ను అంమ్ముకొని పోవలెనని విచారించి వీరు అంమ్ముకున్న లక్షణం- మోరెంపూడి వఝులు అనేఅతడు శ్రీవత్స గోత్రులు వెలనాడు నియ్యోగి, క్రియం చేశిరి గనుకను కనుబొమ్మకంటి సుందరయ అనే అతడు తాను సంప్రతి భాగస్థుణ్ణి వుండిపరాయిల్కు అంమ్మనియ్యను అని వారు వఝులతో చేశిన క్రియం తంమ్మవరం రెండు తెగలవారు రెండు పాతికెలు క్రియం ౫౦ బొమ్మకంటి సుందరయకొనెను. దిగుడు పాతికెలు ౨ న్ను సాయింభాయినస గోత్రుడైన మాదిరాజు కృష్ణంరాజు కొనెను. క్రియం ౮౦ వరహాలు. యీరెండు గ్రామాదులు క్రియం ౧౩౦ వరహాలకు కటుకూరి నాగయ్య ధూళిమెట్టి అన్నంరాజు దిడుగు తంమ్మవరాలు తమిమిరాశి అమ్ముకొనిరి. కాశిపాడు ప్రథములు భారద్వాజ గోత్రులు వీరిని రాచనాలవారు అందురు. యీ రాచనాల వెంకన్న అనే అతడు యీ సాయింభాయినస గోత్రుడైన మాదిరాజు కష్ణంరాజుకు ౬౦ వరహాల్కు అంమ్ముకొని దేశాంతరులు అయిపోయిరి. కటుకూరి నాగయ ధూళిమెట్ట అన్నంరాజు రాజ నాల వెంకన్న యీ ముగ్గురు దేశాంతరులయి ఓరుగల్లు కాశ్యప గోత్రులు వెలనాడు వీరిని యద్దనపూడి వారు అందురు. యీ యద్దనపూడి గోపరాజు అంమ్ము కొనెను. అంబటిపూడి కరణం నందవరీకులు భారద్వాజ గోత్రులైన గోపాలుని బాపిరాజు అనే అతనికి క్రియం ౫౨ వరహాల్కు అంమ్ముకొని యద్దపూడి గోపరాజు దేశాంతరుడు అయెను. ఆ గోపాలుని బాపిరాజు తనకు స్నేహితుడని ప్రథముడు అయ్ని దీవిలక్ష్మయ్య అనే అతణ్ణి ఆవోరు గంటికి హస్తగతం వుంచెను... ...ంగల్లు ఏక సంప్రతి ప్రథములు యీ గోపాలుని బాపిరాజుకు సగం సంప్రతి ౪౦ నలుభై వరహాలకు అమ్ముకొని దేశాంతరులు అయెను. యీ ధరణికోట పొలంలోది అమరేశ్వరం ప్రభవ పంచకమందు యీ ధరణికోట బ్రాహ్మణులు అగ్రహారాల్కు తూపలు ౧౬౪ పోయి హద్దుచేశి అమరేశ్వరం ప్రథములు గౌతమ గోత్రులు ఆత్రోట వారు అనేటివారికి గ ౬౦ అరువయి వరహాల్కు అమ్ముకొని ఆత్రోటవార్కి యీ ధరణికోటకు హస్తకంలివుంచి ధరణి కోట బ్రాహ్మణులు దేశాంతరులు అయిరి. కొల్లిపర కొండపాటి శరభరాజు అతన్కి గౌతమ గోత్రుడు బుద్ధవరపు వెలనాడు సంప్రతి ౧వీరిని తోరణాలవారు అందురు గౌతమ గోత్రులు తోరణా తింమ్మరాజు యీకొండ పాటి శరభరాజు అని అతన్కి...... బుద్ధవరం ౪౦ వరహాలకు అమ్ముకొనెను. రాజనాల పురం వెలనాడు కౌశిక గోత్రులు సంప్రతి ౧ కొల్లిపర కౌండిన్య గోత్రులు వీరిని ఆరాధ్యుల

లింగరాజు అనే అతన్కి........రాజనాపురపు వారని తరిగొప్పల వారు అంటురు. యీతరి గొప్పల విశ్వపతి అనే అతడు యీఆరాధ్యుల లింగరాజుకు క్రియం గ ౩౨ వరహాల్కు అమ్ముకొని వీరు యిద్దరు దేశాంతరులయిరి. వీరిని కౌండిన్య గోత్రులు కంత్తేరు వెలనాడు కౌండిన్య గోత్రులు సంప్రతి ౧ వీరిని యద్దనపూడివారు అందురు. యీవెంకన అనే అతడు రామకూరి రఘుపతి అనే ఆతన్కి ౬౦ వరహాలకు అమ్ముకొని పోయెను. ఇవి పూర్వక్రియాలు యీగ్రామాదులు రౌద్రి సప్తక ప్రభవ పంచక క్షామానకు అమ్ముకొని దేశాంతరులు అయి పోయిరి. అర్ధ జీవనం గల వారు పోలేదు. వీరిని యాద్వాదశాబ్దాలు పట్టలుకొట్టి ధర పక్క రీతున అమ్మినది గనుక జీవంతులు ఆయివుండిరి దేశాంతరులు అయిపోయి తిరిగివచ్చి జల్లిగంపవారు ప్రథములు భారద్వాజ గోత్రులు యలమందలో సంప్రతులు సంమ్మె హిని వీసంక్రియ లబ్దంకు కొనుక్కొని కుదురు కొనిరి. మంచికంటివారు నల్లపాటిలోను సంప్రతులు ౩ లో వీసంమ్మువాని క్రియానకు కొనిరి. కొరితెపూడివారు అనేటివార్కి సంముక్కా వ్రిక యాలు కొనిరి. మేడికొండూరులోని హిరింసంసంమ్మువాని క్రియానకు కొనిరి. పదివీసాలు గౌతమ గోత్రులయిన యాంబలూర్‌వారు పదివీసాలు అనిరి. ప్రత్తివాడు కరిణీకం యోలూరి వారు అనేటివారు పరకనం మ్మోవాని కొనిరి. (అక్కడ మాతృభిన్నం) హస్తకులను నిల్పి పోయిరి. కొన్ని వూండ్లవాండ్లు కామరాజుగడ్డ బాట్రిగడ్డ రుద్రిపరాలకు విశ్వాత్ములవారు లింగధారులు గనుకను తమశిష్యులయిన భారద్వాజ గోత్రులకు హస్తకంవుంచిపోయిరి. మోదుకూరి అర్వలు వశిష్ఠ గోత్రులను వుంచిపోయిరి. కెల్లిమర్ల నియ్యోగులను వుంచిపోయిరి. అంగ్గలకుదురు తమ బంధువులను పిసపాటి వారు గౌతమ గోత్రులను మంచిరాజు వారు అందురు. పెనుగుదురుపాడు రావవారి వెంబడి వచ్చిన బ్రాంహ్మణులు దేశాంతరులు అయిరి గనుకను భారద్వాజ గోత్రులు నియ్యోగులు ఆక్రిమించి వీరు వెలనాడు పెనుపులి శెనల వారిని హస్తకం వుంచిపోయిరి. వీరు నియ్యోగులు వెలనాడు పెదకాంచూరు బ్రాహ్మణులు కంభంమెట్టవారు ముచ్చికంటివారు అనే వారిని వుంచిరి. పెదపరుప్రి కొల్లిపరవారిన వుంచిపోయిరి. పెదరావూరు సాయింఖాయినస గోత్రులు ప్రథములను వుంచిరి. పెదపూడి బ్రాహ్మణుల అమృతలూరి కరణం మౌద్గల్య గోత్రులను నందవరీకుంణ్ణి వుంచి ధరణి కోటవారు ప్రథములు గౌతమ గోత్రులు అత్తోటవారు అనేటివారిని వుంచిరి. వీరిని నడిమిపల్లి గూడవల్లులు నియోగినివుంచిరి. వీరిని నడిమిపల్లి పేర్తున పోయిరి. యీరీతున ఉంచి దేశాంతరులు అయిపోయింది. గనుకను యీనియోగ్యులు కొన్ని ఊళ్ళను తామే ఆక్రమణచేశిరి. కొన్ని వూళ్లవారువచ్చి యీవణస్తకులను వెళ్లదోలిరి. బండారుపల్లి వాస్తుకలు వీరు ఆక్రిమించిరి. చిలుకూరి అంమ్మరాజువారు అనేటివారు ప్రభవ సంచకసప్తకాల్కు హస్తకులను వుంచి దేశాంతరులు అయినారు. స్వస్తిశ్రీ విజయాభ్యుదయశాలి వాహన శరవరుషంబులు ౧౩౦౦ మీదట ప్రమాదినామ సంవత్సర చైత్రశు ౫ అంగారకవారం ఘూముప్రొద్దుయెక్కినవేళ కొండవీటి దుర్గం పోయివుంచి అశ్వపతులు తీస్కునిరి తురకల యేలుబడి ఆయను. కొండవీడు కొండపల్లులు ముర్తుజాంనగరు ముస్తుఖాంనగరు అనిరి. యీరెండు సర్కారులు అశ్వపతులు బేరీజుచేసే గనుకనుమూర్తుజాంనగరు శిస్తుయొక్క ముస్తుఖాంనగరు శిస్తు తక్కువ అయగనుకను రావిపూడితో కూడ పధ్నాల్గు మాండ్లశిస్తు ......ముస్తఫాంనగరుశో కల్పిరి గనుకను యీరెండు సర్కారుల శిస్తు సమం చేశ రాయిపూడి అలాయిదావిలాయితి అనిరి. పాములపాడు౧,

తెగలపూడి౧, ధరణికోట౧, బందారావూరు౧, రావిపూడి౧, ముద్దళం౧, ఉండవల్లి౧, పెనుమాకు౧, తాడేపల్లి౧, ప్రత్తూరు౧, కుంచనపల్లి౧, తూమునూరు౧, దావులూరు౧, యీపధ్నాలుగు గ్రామాదులు కొండపల్లి శిస్తు కిందవి...లాయీఖోహీ ఆయెను. గోకర్ణేశ్వరపు పొలంలో పాలెంపూరు వెనిజాంపట్టణములో అయను పేరు వుప్ప...మహాలు చేశి యీమహాలుకింద గ్రామాదులు నిజాపట్టణము ౧, పెరవలి ౧, అల్లపర్రు ౧, పూండివాడ ౧, కాటూర్లు ౧, మొండేర్రుడు౧, ఆముదాలపల్లె ౧, చెరుకుపల్లె ౧, గణపవరం౧, యేలేటిపాడు ౧, రాజవోలు౧, అడవులదీవి ౧, కూచనపల్లి ౧, వుల్లిపాలెం ౧, పోటుమెర్క ౧, చినమట్లపూడి ౧, పెదమట్లపూడి౧, పల్లపట్ల౧, పెదపల్లె ౧, కొమరవోలు౧, వెంటపాలెం౧, ధూళిపూడి౧, బాపట్ల౧, కడకుదురు ౧, గంజా ౧, చందవోలు ౧, అమర్తలూరు ౧, వెలగపూడి ౧, పేరాల ౧, కొత్త మంగళగిరి ౧, దేవరంపాడు ౧, యీ ౩౨ గ్రామాదులు నిజాంపట్నం, రాజురాజం జూనామహాలు, నిజాంపట్నం అలాయిదా ఆయెను. కొన్నిమధురాల కింద వుండె గనుకను జంపనివారి కిందను కోనూరు ౧, చామర్రు ౧, చింతపల్లి ౧, గింజుపల్లి ౧, కుంటద్ది ౧, బుడపల్లి ౧, తాడువాయి ౧, చల్లగరికె ౧, మాదిపాడు ౧, ఈ తొమ్మిది పూళ్ళు జొంపినవారి కిందను అలాయిదా అయిపోయెను. కైత్తేపల్లి వుదయగిరిలో కలిపిరి. పరుచూరు అద్దంకిలో కలశెను. కేశనపల్లె, యెనమల మందం౧, తొండపి౧, మామం కొనూరు౧, జువ్వలకల్లు యీఆరు గ్రామాదులు బలుకొండ కిందచేరి పోయెను గనుకను దేశస్తుల విచారించి పధ్నాలుగు శీమల్కు పధ్నాలుగు సంతులు చేశిరి. సముతు కింది గ్రామాదులు యీమునుగోడు ౨౬ పాలడ్గు ౧౪ నాదెండ్ల ౬౬ హవేలి ౪౪ తాడికొండ ౨౨ మంగళగిరి ౩౩ నూతక్కి ౧౪ చేబ్రోలు ౩౬ గుంటూరు ౩౪ పొన్నూరు ౪౪ చెరుక్కూరు ౧౨ సంతరావూరు ౧౦ కూచిపూడి ౨౪ పులివర్రు ౨౨ పాలెములు పూర్లు మధురాలు ఆయను. కొమాలు బేరీజు చేశేవరకు యీకొండవీటిశీమలను...మధురాలు అయివుంన్న గ్రామాదులు చోడమమరాల గ్రామాల కింద దాఖలాలు చేశినది. మందపాడు పెనుమూడి సమేతు ౧, రావిఅనంతవరపు పూడిసమేతు ౧, తూర్పు కొమరవోలు చాట్రగడ్డ సమేతు ౧, తాడిగిరి కొప్పోడు ౨ న్ను కొల్లూరు సమ్మేతు ౨ న్ను తూర్పు పెంచికలపూడి పెరువలి సమేతు౧, దగ్గుమల్లి గోవాడసమేతు ౧, వుత్తరంపల్లపట్ల అలపాటి సమేతు ౧, కందేవి చోరు ౧, పులిచింతలపూడి కూచిపూడి సమేతు ౧, అయితానగరు తెనాలి ౧, బుగ్గవరం రాజనాలపురం ౨ న్ను కొల్లిపర సమేతు న్ను దుర్గంపూడి పెరుకలపూడి సమేతు ౧ చోడవరం జువ్విపూడి ౨ న్ను లయు సమేతు ౨ న్ను దేవరపల్లి చిల్కలూరు సమేతు ౧ బొల్లవరం చిలపులి సమేతు ౧, వుత్తర ఉప్పలపాడు తూర్పు దొండపాడు ౨ న్ను పెదవడ్లపూడి ౨ వుత్తరనారాకోడూరు కంతేరు సమేతు ౧ ప్రియ్యంమిట్ట సిడుముక్కల సమేతు ౧, పడమటి దొండపాడు తుళ్లూరి సమేతు ౧, ఉత్తర గుండవరం నెమలి కంట సమేతు ౧, గోపీనాథపురం పెదపల్కలూరు సమేతు ౧, త్రిపురాపురం వెంకటపురం రెండున్ను యన్మదల సమేతు ౨ గొట్టిపాడు ప్రత్తిపాటి సమేతు ౧, పడమటి కొమరవోలు పసుమర్తి ౧ నాగులపాడు, గార్లపాడు,కొల్కలూరి సమేతు౨—సాపాడు పల్లిపాడు వంగిపురం సమేతు ౧, పోతవరం పడమట జొంన్నలగడ్డ ౧, త్రిపుర సుందరపురం సాతులూరు సమేతు ౧, నక్కలగుడివూడి పడ్మట పెంచికలపూడి నలసమేతు ౨ ఆముదలపల్లె కొమెరపూడి సమేతు ౧ దక్షిణ గంగవరం కొరప్రాటి సమేతు ౧ చిల్కలూరు నందిగాము సమేతు పడ్మట జంపని చిన తక్కెళ్ళపాడు

తుమ్మళ్ళగుంట యీమూడున్ను పెదతక్కెళ్ళపాడు సమేతు ౩ న్ను దేచవరం వుత్తర పోణుకుపాడు పడ్మట మంగళగిరి యీ న్ను పెదకొండూరి సమేతు ౩ దక్షిణం కొంపల్లె అల్యూరం సమేతు శానంపూడి, మందపాటి సమేతు ౧, వుత్తర తుర్లపాడు వరగాని సమేతు ౧, వుత్తర రంగవరం కుంట, పెదకూరపాడు సమేతు ౨ రామాపురం అంత లూరు సమేతు కాశిపాడు దిడుగు సమేతు ౧, వుత్తర పొట్టాపురం, వుత్తర కోపల్లె పడ్మటి ఒకేపల్లె సమేతు ౩ తింమ్మాపురం, అప్పాపురం, మోచళ్ళపల్లి, నాదెండ్ల సమేతు ౪ అగతవరం, పెదకాకాని ౧, బుడమ, కొరివేడు, గరికపాడు ఈమూడున్ను గుంటూరు సమేతు బోడపాడు పోతుకట్ల కుంకలమర్రు సమేతు యక్కటల వుప్పవరపాడు సమేతు పినపాడు పెద కూరిపాడు సమేతు ౨ పడమట మున్నంగి కాజ సమేతు ౨ అలరాల యాదలి సమేతు ౧, రోకుంటిగుండ్ల శిద్ధాపురం మెట్టపల్లి అనంతవరం పినపాడు, పెదపాడు యీ ౬ గ్రామాదులు గజరాయని వేల్పూరి సమేతు అయ్యవరం కంచెర్ల కతెవరం సమేతు ౨ యివి దాఖలా యీపుం డెలనాటి మాటలు ఖండపీలు అనంగ్గాను కుచ్చళ్లు అనుట ఖండపీలు ౨ అయితేను కైలుకుచ్చెల అందుకు కుంటలు ౪౦౦ అయితేను కుచ్చల. యీకుచ్చెళ్ల పేరు పూర్వకత్తెర యందురు. యీనూరు కుచ్చళ్లపేరు మర్తుక అందురు. యీవెన్కన పొండినలనూరు కుంటల కుచ్చల పేరు ఖండపీలు అందురు. యీవెన్కను ౦౦ కుంటలకు కుచ్చెలపేరు ఖండలి అందురు. ఖండ్రివాటు అనంగ్గాను గ్రామంలో తునకు ఖండెమనంగ్గాను బారలో. సఖుఖండి అనంగాను పుట్టెడు అనుట, మారద అనంగాను కుచ్చల అందురు. తూపకుచ్చెల ౨॥ సంఖ్య కుచ్చడ్లు యిన్ని సంఖ్యలు అయ్ను పదహారు పురనాలుగు బారలుఘటకర్తి అంన్నాను, మర్తువు అంన్నాను, తూపలు అంన్నాను. చింన్నపాటి పెద్దపాటి విచారించుకునేది. జాగీర్లు యిచ్చినాడు దక్షిణం యీపూరు ౧ కుక్కలమర్రి చోడపాడు ౧, యీనాల్గు గ్రామాదుల్కు వుప్పుటూరు అయిల్లాఖానునికి ౧౨౦౦౦ వేలవరహాల్కు జాగీరు యిచ్చిరి గనుకను యీగ్రామాదులు వుప్పుటూరి కిందను కల్సిపోయను. యీఅబ్దుల్లాఖానివారు ఉప్పరువ యీగజపతివారు అలాయిదా పొలిమేర హద్దులు నిల్పి గ్రామాదులు చేశిరి. పైపేటిపొలంలో పాలెం రేపూడి ౧, చినకూరపాటి ముప్పాలపూడి ౧ యీవనిపొలంలో పాలెం దుగ్గిరేలపూడి ౧, చేబ్రోలు వడ్లపూడి పొలం పెనుగుదురుపాటి పొలం కల్పివడ్లపూడి పొలంలో పాలెం శ్రీరంగపురం యీనాల్గు గ్రామాదులు జగపతివారు చేశినవే. రెడ్లవారు చేశిన గ్రామాదులు సొలస పొలంలో పాలెం సంక్రాంతిపాడు అయిలవరం ౨ యీగ్రామాదులు రెడ్లవారు పొలిమేర హద్దులు చేశిరి. కృష్ణదేవరాయ్యలు వ్రాసిన గ్రామాదులు:—వెంన్నాదేవి పొలంలోను పాలెములు ౨ కి పొలిమేరహద్దులు చేశ్ని గ్రామాదులు భట్టుపాడు అనేగ్రామం కంకణాలపల్లి అనిరి పొంన్నకంట్టి పొలంలో పాలెం పొలిమేర హద్దులు చేశి ఖండికి చేశి పొంన్నగంటి గోపినాధునకు యిచ్చెను. పొంన్నకంటి ఖండ్రికె అనిరి. యీమూడు గ్రామాదులు కృష్ణదేవరాయలు పొలిమేరనిల్పి గ్రామాలు చేశెను. తరువాత జటామాలి మగరాజు అత్తోట పొలంలో పాలెం హద్దులు నిల్పి ఈంచవరం పూర్తు ఆయను. యీవని అత్తోట యీరెండు ఊళ్ల పొలం కల్పి గ్రామం చేశెది తుర్కాణ్యం అయిన వెన్కను తాళ్లూరి పోలంలోను తూపలు ౫౦ ఖండ్రికె చేశి శ్రీరంగపురం అని గ్రామం కట్టించి పొలిమేర హద్దులు నిల్పిరి. యడ్లపాటి పొలంలో తూపలు ౧౫౦ పొలిమేర హద్దులు చేశి విశ్వ నాధుని ఖండ్రికె అని నామం గనుకను చేశెను. గ్రామాదుల్కు యెడ్లపాటి పొలంలో తూపలు

౩౨ కార్యాలపొలంలో తూపలు ౧౼౨॥ గరికిపూడి పొలంలో తూపలు ౧౼౨॥ సదాశివరాయలు చేశిన గ్రామాదులు నుగురుపాటిపొలం దేగడగడ్డపొలం వేమవరపుపొలం యీమూడు పూర్తి పొలం ౭౫ పొలిమేర హద్దులు చేసి ముడుంబ అంయ్యావార్లగారికి ఖండ్రికె యిచ్చిరి. గ్రామం కట్టించెను. ఈఖండ్రికె గ్రామం ఆయను. వంకాయలపాటి పొలం తూపలు ౬౦॥౦ పొలం ౧౦౦తూపల పొలం బాణాదార్లకు యినాం యిచ్చిరి గనుకను యీబాణాదార్లు కాశీ విశ్వేశ్వరుని పేరిట పాలెం కట్టి హద్దులు పొలిమేరలు చేశిరి గనుకను విశ్వనాథుని ఖండ్రికె అనిరి. తుర్కాల యేలుబడి పాటిబండ్లపొలంలో పాలెములు రెండు కట్టుకొని కాపురాలు వుండి పొలిమేరహద్దులు చేశి జూలాల్పురం, ముస్సాపురం అనే గ్రామాదులు ఆయను. అమీనుబాదా యాంబలూరి పొలంలోనిది ఆల్లిపురం వెదపణిదంపు పొలంలోది. జటాలుఖానుని పొలంలోది దర్యాపురం అనిరి. వుత్తరగంగవరం అనే గ్రామం యక్కాట పులిపాక అనే గ్రామం జెబతుపురం అయ్యెను. ములుకుట్ల అనే గ్రామం యస్సాపురం ఆయను. యీకొండవీటిశీమ గ్రామాదులు హవేలీ గ్రామాదులలోను యీవెన్కను వీరు చేశ్ని గ్రామాదులు కాకనుమున్కపూర్వపు గ్రామాదులు ౬౦౦ యివి శీమామూలం అయినద్ది. కొండవీటికి మాణిక్యారావు, వచ్చిన సంవత్సరం...శ్రీవీరి యింటిపేరు కృష్ణానదివారండురు. వీరు వోరుగంటి దుర్గానికి నాయకులయిన తర్వాతను యీకృష్ణానికొండన్న అని అతన్కి సంతతి లేదు యితని తంమ్మని కుమారుడు చిన్నవాడు యీచిన్నవాణ్ణి వెంటపెట్టుకొని యీకొండన్న ఖుదాహుశాదశహనానకు వచ్చెను. గనుకను ఖుదాహుశాన్కు కొమాళ్లులేరు గన్కను యీచింన్నవాణ్ణి చూచి చాలా దయవచ్చి మాటలు మాణిక్కాలు యీచిన్నవాని వనిదయివచ్చి మాణిక్యారాయుడు అనీపేరు యిచ్చి యితన్కి కొయ్యేల కొండదుర్గానికి నాయకరానికిని ధరణిని చేసె గనుకను కొయ్యేల కొండలో యితని మన్వంతరం వుండిరి. యితని కొమారుని మన్వంతరానను విఘురాముని నమామోనునకొయ్యేల కొండ విడిపించి కొండపల్లి దుర్గాన్కి నాయకరం అంపించ్చిరి. యీ కొండపల్లిలోను కొంన్ని దినములు జరిగిన తదనంతర మందునను కొండవీడు కొండపల్లెలు తుర్కాణ్యం అయ్ని తర్వాతను కొండపల్లె నుంచి కొండపల్లి నాయకరానకువచ్చిరి. వీరు వచ్చి సంవత్సరము స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౫౦౭ అగు నేటి తారకనామ సంవత్సర అశ్వీజ శుద్ధ ౧౦ గురువారం ముంమ్మన్న మాణిక్యారాయడు ప్రివేశము యీయన బాల్యనామము ముంమ్మన్న అని నామాంకితము గనుకను ముంమ్మన్న మాణిక్యారాయుడు అనిరి. యాదాస్తు మానూరువారు వచ్చిన సంవ్వత్సరములు మానూరివారు మజుము వప్పుకొని తురకాణ్యం అయిన ౧౩ సంవ్వత్సరములకు వచ్చిరి. వీరు వచ్చిన సంవ్వత్సరం స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౫౧౫ అగునేటి నందన సంవత్సరమున వచ్చినారు. ఇక్కడికి పొదిలెశీమ స్తలకరణం పోలంరాజు పెదఅన్నంరాజు వుద్యోగ ధర్మం చాతను వుండి వ్రాశిన ప్రికారము పొలిమేరతొక్కగలందులకు విజ్ఞానేశ్వర వచనంతెనుగు పద్యము.

గ్రామంబు పొలిమేర కరయు చెనిలు పట్టి
కాలాంతరంబున కలశెనేని
విధ్రవిధ్రుల గొల్లల వేటకాండ్రను వొంత
చేవికలువెవుడి శేయువారి

పరగసీమకు ముంన్ను పాతిన బోగాలు
యిసుమును లాసుర్రు పైరు నలువ (మరియు)
కట్టిన కట్టలు కొడ్నభావులు
కూపముల తటాకవనము
యిందులో నసమెతటనే కట్టి నేమయు
లేకుంన్న పల్లెలందు...చుట్లపట్లున్న ప్రభులు సాక్షిగాగ
ప్రతిపట్టినపుడేమీ తెలసి నరుడు నడువవలయు !!
సాక్షులకు !!

పుత్రీ పుత్రహీనుని భృష్ణుని కృష్ణుని సంగహీనుసింధునాటదాని బదిర ప్రోందుంగు... బాలుని గుణహీనుసాక్షి సత్యములకు జనధునద్మలో!! ధారాదత్తము దత్తపుత్ర క్రియములన్ దౌహిత్రమున్ భోగ్నములన్.

పారంపర్యము జ్ఞాతి లబ్ధమును మార్చెనట్టి సమ్మతోద్ధారోంశంబును రాజుదత్తియును వ్రజదత్తిం బైనకంన్నాలిపరి సహయ సంప్రతి యదృశ్యంబున్నది కుంస్థితులూ గోరంట గరికిపాటను నడిచిన పూర్వవృత్తాంతం శ్రీయారెడ్లు అగ్రహారములు యిచ్చి భూమి యేలి చనిన తదనంతరమందునను కృష్ణదేవరాయలు యేలెను. యీంయన యేలుబడిలోను రెడ్లు యిచ్చిన అగ్రహారాలు నడిపించకపాయను. శీమలు కర్ణాటకంకింద కల్పుకొని గ్రామాదులు కొంన్ని శీమలకింద కల్పుకొని బెల్లంకొండ గ్రామాదులు ఇరువయినాలుగు గ్రామాదులు అడ్సుపల్లి వారు అనే కంమ్మవారికి కొల్వుబడి కిందను మొకాసా యిచ్చిరి. గనుకను యీ అడ్సుపల్లివార్కి యిచ్చిన గ్రామాదులల్లోను రెడ్లవారు యిచ్చిన ఆగ్రహారాదులు గోరంట గరికిపాడు చిలుకొండ గ్రామాదులలో కల్పియిచ్చినారు గనుకను యీ అడ్సుపల్లి వారు యేలుచూవుండి తదనంతరమందునను రెడ్లవారు యిచ్చిన అగ్రహారములు నడిపించకను యీ అగ్రహారము పూండ్లవారికి కృష్ణదేవరాయలు చేను పెత్తనం కరిణీకపు మిరాశీలు యిప్పించి అగ్రహారాలు నడువదాయను గనుకను గరికిపాటివారిని మల్లాదివారు అందురు. యీ రెండు గ్రామాదులవారు తమ...కృష్ణదేవరాయలు తిర్గి అగ్రహారాలు యిచ్చినట్టు గాను దొడ్లెటికంసాలెవారి చాతను గరికిపాటివారి పలుకులు రాగి పలకలు అయిదుచేయించి రాయలు యిచ్చినట్టుగాను శాసనం వ్రాయించిరి గనుకను గోరంటవారు పలుకులు చేయిస్తూ వుంన్నారు గనుకను ఆదొడ్లేటిలోను చేయించగాను యీ అడ్సుపల్లివారికి ఆశ్రితుడు అయి వుండి తెలగాణ్యులు యోలూరివారు అని బ్రాంహ్మణులు వచ్చి అడ్సుపల్లివారితోచెప్పిరి. గనుకను అడుసుపల్లెవారు రాయలవారితోను యేమాటచెప్పినా విని అంటువుండె గనుకను యీకృష్ణదేవరాయల్కు యెరుక పరచి చేశిన అగసాలెవాణ్ణి తెప్పించిరి గనుకను అగసాలవాడు గరికిపాటి బ్రాంహ్మణులకు చేసి యిచ్చినారు గోరంటవారు చెయ్యమంటే చేస్తూవుంన్నాను అనిచెప్పి గనుకను యీరగోరంటవారు పల్కు చేయించినారు. అని యేమి వుపధ్రవము వచ్చునో అని దేశాంతరులు అయిపోయిరి. వీరు దేశాంతరులు అయిపోతేను యీగోరంట రెండు భాగములు చేశి యీఅడ్సుపల్లివారు ౧ భాగం, వకభాగం కౌండిన్య గోత్రులయ్ని యోలూరువారు తనకు ఆశ్రితుడు గనుకను యీయేలూరి వార్కి శ్రోత్రియం యిచ్చిరి. ఆగ్రామం లేఖపత్రము వ్రాయను యీఅడ్సుపల్లివారు కట్టమూరివారి కరణాలు అయ్ని నియ్యోగులు చాతను కరణీకం వ్రాయించిరి.

యీ రీతున కొంన్ని సంవత్సరంబులు జరిగించిన తదనంతరమందునను యీఅడ్సుపల్లివారు వదలి పోయిరిగనుకను గరికిపాటివారు గోరంటవారు తిరిగి గ్రామాదులలోకి వచ్చిరి గనుకను యీకట్టమూరినియోగ్యులు గోరంట కరణీయం తనదని మల్లాదివార్కి కరణీకం వృత్తేజో పార్జనలు యివ్వకపోయిరి గనుక యీ కట్టమూరినియ్యోగులు మల్లాదివారు వుభయతృలు కలత పెట్టుకుని తగవున పడిరి గనుకను తగువువారు పెద్దలయ్నువారు విచారించి యీగ్రామము రెడ్లవారు యిచ్చిన మిరాశీ యీవెన్కను రాయలవారు మిరాశీ యజమానత్వం యిచ్చి నారు సూకు కరణీకం యేరీతినవచ్చినదిని అడ్సుపల్లివారు వీరులేకుండగాను మీచాతను వ్రాయించుకొన్నారు అని తగుచెపెట్టి వారు మల్లాదివారిని కట్టమూరినియ్యోగులును పాప పుణ్యాల్కు దలణోలచేసి కట్టమూరి నియోగ్యులను మల్లాదివారి చాతను తగూవారు జీతంకిందను యాభై వరహాలు యిప్పించి నియ్యోగుల్కు అక్కరలేకుండచేశిరి. శ్రీ శ్రీయీరెడ్లు యిచ్చిన అగ్రహారపు వూండ్లవారు తమకు నడుపక పాయనని అంన్నారు గనుకను యీ వెన్కను నాలుగు అయిదు గ్రామాదులవారు రాయదుర్తిపల్కులు చేయించినారు. గనుకను కృష్ణదేవ రాయలు అగ్రహారాలు నడిపించెనూలేదు తాను యివ్వలేదు. సంప్పటం కోనప్ప వ్రాయించిన ప్రకారము ॥

శ్రీ శ్రీ శ్రీ॥ రామ ॥ శ్రీ శ్రీ ఆంజనేయ॥
శ్రీకృష్ణార్పణమస్తు......

# 11

గుంటూరు అనేది పూర్వం అరణ్యముగా వుండి అగస్త్యులున్ను గౌతములున్ను వీలుగ గుళ్ళు నిర్మాణంచేసి గ్రామం యేర్పరిచి అచ్చట వక పెద్దగుండు వున్నందున గుంటూరు అనే వుంచిరి.

తాలూకే చింతపల్లి, సర్కారు ముర్తుజాన్నగరు. బుచ్చయ్యా పొత్తూరి సుందరరాము వారు వ్రాయించినది.

పూర్వం యీ గుంటూరు కేవల అరణ్యంగా వుండేటప్పడు త్రేతాయుగమందు అ స్త్యులున్ను గౌతములున్ను సంచారార్థమయి యీ అరణ్యానికి వచ్చినంతట యీ అరణ్యమం వక బ్రహ్మాండమయ్ను గుండు వుండేది. ఆ గుండువద్ద వక కుటీరము యేర్పరచుకొని య గుండుకింద ఒక తీర్థం నిర్మాణంచేసి యీ గుండుకు యీశాన్యభాగమందున అగస్త్యులు లిం ప్రతిష్టచేసి అగస్త్యేశ్వరుడనే అభిదానం వుంచినారు. యిందుకు దక్షిణభాగం గౌతములు వి ప్రతిష్టచేసి గోపాలస్వామివారనే అభిదానం వుంచి పూజోత్సవములుచేసి కొంన్నిదినా యిక్కడ అగస్త్య గౌతములు వాసంచేసినారనింన్ని యిక్కడ స్థలజ్ఞులు చెప్పతున్నా యిక్కడి స్థలపురాణం అవాంతరంలో పోయ్నుదనింన్ని చెప్పతున్నారు. ఆమీదట కలియు నంతరం జయనులు మహాప్రబలమయి కాశీనుంచి యీ ప్రదేశాన్కి వచ్చి యీశీమ య

త్తున్ను ఆక్రమించుకొని యీ అరణ్యమందు వుండే గుండ్లున్ను యీ లింగాన్నిన్ని చూచి యిది మహాపురుషుల ఆశ్రియమన్నిన్ని యిక్కడ గ్రామనిర్మాణం చెయ్యవలెనని యోచన చేశి యీ గుండుకు ఆగ్నేయభాగాన గ్రామనిర్మాణం చేశి గుంటూరు అనే నామధేయం వుంచి యీగుండుకు దక్షిణభాగమందు వశిజయిన ఆలయం కట్టి జనబింబ ప్రతిష్టచేశి పార్శ్వనాథ తీర్థంకరరు అనే నామధేయం వుంచి సమస్త పూజోత్సవములు నడ్పించినారట యిందుమాత్రిం తెలుస్తున్నది.

వీండ్లు వుంటున్నది ఆ తదనంతరం కొంన్ని దినాలుకు మోహనరాజు గోపాలరాజు అనే రాచకొమారులు యిద్దరు వుత్తరదేశంనుంచి కుష్టవ్యాధిచాత అనేక తీర్థయాత్రిలు చేస్తున్ను అనేక బలంతోటి యీ గుంటూరి మార్గంగాను వచ్చి యీ గుండువద్ద మొకాంచేసి యిద్దరున్ను వినోదార్థంగా యీ గుండుమీద యెక్కి యీ గుండుకింద వుండేటి తీర్థం చేతోటి తీసుకొని చల్లుకొని వళ్ళు యావత్తును తడుచుకొనేటప్పటుక్కి ఆకుష్టురోగం దురదల్యాకుండ వుండేటపుట్కి అప్పుడు వీరు యీ తీర్థములో యేమో మహాత్యంవున్నదనిన్ని యోచనచేశి యీ తీర్థములో ఆరునెలలు స్నానపానం చేశేటప్పట్కి కుష్ఠ విమోచనము అయి పరిశుద్ధదేహులయినందువల్ల అపుడు వీరు తెచ్చిన ధనం యావత్తున్ను వ్రయంచేసి యీగుండు పగలకొట్టి యీ గుండు కింద బ్రహ్మాండమయిన ఒక చెరువుగా తొవ్వించి యీ చెరువుకు పూర్వభాగమందు సోపానులు కట్టి అక్కడ వినాయకుంణ్ని ప్రతిష్టచేసి వినాయక పట్టమనాన్కి నామధేయం వుంచి యీ అగస్తేశ్వర గోపాలస్వామివార్కి గర్భగుడి మొఖమంటప ప్రాకారములు కట్టించి సమస్త పూజోత్సవములు జరిగించినారు.

తదనంతరం విష్ణువర్ధన మహారాజు రాజ్యం భారం చేస్తున్నవుండి యీకొండ్డవీటి శీమలో అనేక అగ్రహారాలు యేర్పరచి బ్రాంహ్మణులకు యిచ్చినందుకు దాఖలా యీశీమలో అనేక మంది వారు యిచ్చిన అగ్రహారాలు అనుభవిస్తున్నారు. అపుడున్ను యీగుంటూరు అగస్తేశ్వర గోపాలస్వామివారికి సకల వుత్సవాలు యథావిధిగా జరిగినవి ఆతదనంతరం వడ్డెవాండ్లును మహాప్రిబలమయి వుత్తరాదినుంచి యీకొండ్డవీటి శీమకు వచ్చి యీశీమ యావత్తును ఆక్రి మించుకొని యీశీమ యేలుతూవుండగాను తూర్పుశీమ నుంచి రెడ్డివాండ్లు యీకొండవీటికివచ్చి యీవడ్డెవాండ్లుతోటి యుద్ధంచేశి జయించి యీశీమ యావత్తు తమ స్వాధీనం చేసుకొని యేలుతూ వుండగా యిప్పుడు వుండే యీవాశిరెడ్డివారి పూర్వులు రెడ్డివారితోకూడా కొండ్డవీటికివచ్చివారి శాయహగాలతో తిరుగుతూవుండి వారి అనుగ్రహం సంపాదించుకొని వారివల్ల యీశీమలోకొన్ని సమతులు జాగీరుగా అనుభవించినారు. ఆమీదట శాలివాహన శకవరుషంబులు ౧౦౩౦ (1109 A.D) అగునేటి క్రోధ సంవత్సర మందు శ్రీమన్మహామండలేశ్వర రామదేవరాయలు ప్రిధివిరాజ్యం చేయుచుండగాను అప్పుడు యీగుంటూరుకింద దశాలేశులుగు పాటెలు చెల్లుతూ వుండేది. అపుడు వీరి కార్యకర్తలయిన్న సాశ్వతిమ్మరసయ్య అయిండ్లు నాదేండ్ల అప్పరయ్యగారు యీగుంటూరికి అయిదు సంప్రితులు కరణాలును యేర్పరచి పూర్వం వ్రాశిన దండకవిలెలు ప్రకారం యీగుంటూరి మిట్ట మెరగరి అద్దులు యేర్పరచి యిచ్చినందుకు దాఖలా యీ గుంటూరి కరణాల దండకవిలె హజూరు వున్నది. ఆమీదట కొంన్ని దినాలకు వాశిరెడ్డి వీరప్ప నేడు అనేకంమ్మ అయిన సదరహి రాయలవద్దకిపోయి వీరిని అను నరపక్షంచేశి వీరి కార్యభోగాలు చక్కపెట్టుతున్నా వుండి వారి అనుగ్రహం సంపాయించుకుని వారి నుంచి నందిగామ శీమ

జమీందారి సంపాయించుకున్నారు. తదనంతరం యీయన కొమారుడయిన వారెడ్డి పెద రామన్నగారు నందిగామ శీమ జమిందారు అనుభవిస్తున్న రాయల అనుగ్రిహం నిండాసంపాయించుకొని వారినుంచి ఐందరు సర్కారులలో పెనకంచి. చేబోౢలు శీమలుకూడా జమీందారు యేర్పరచుకొన్నారు. తదనంతరం మొగలాయి అయిన పింమ్మట హిందుస్తానం నుంచి మొగలాయి వాండ్లువచ్చి రామదేవరాయలతోటి యుద్ధంచేశి జయించి విజయనగరం తీసుకొని యీకొండవీడు, వినుకొండ, బెల్లంకొండ మొదలయ్ని దుర్గాలలో తమ్మతాణా వుంచుకొని గోలకొండ ముఖాం యేర్పరుచుకొని వుండగా యీయన కొమారుడయిన చినపద్మనాభునింగారు హైదరాబాదులో వుండె సుభావారివద్దకిపోయి వారిని అనుసరపక్షం చేసుకుని వారి కార్యభాగాలలో తిర్గుతున్న వుండి వుండగా గోలకొండలో వుండె షహఅలం-పాదషా వారికి యితని యందు నిండా యనుగ్రిహంవచ్చి యీ కొండవీడు వినుకొండ బెల్లంకొండ శీమలు జమీదారి వ్రాశియిచ్చి సదరు వ్రాలు దయచేయించి నందువల్ల అదే ప్రికారం యితను సదరిహి పాదుషహవారి చాత అనుజ్ఞ పుచ్చుకొని యీకొండవీటికివచ్చి జమీదారి చేస్తుంన్న సుభావారికి పేషకసు యిస్తు యిరువయి సంవత్సరములు ప్రిభుత్వం చేశినారు తదనంతరం యితని పెంపుడు కొమారుడు అయిన చుబ్బ రాఘవయ్యగారు ప్రిభుత్వానకు యేర్పడి ప్రిభుత్వం చేస్తూవుండగా గోలకొండ సుభావారి తరపున ముసామరతన్, పరాసే మహాలల్లి అనే యిద్దరు పరాశిలు వచ్చి యీకొండవీటి శీమలో తమ్మతాణావేస్కుని యీగుంటూరులో ప్యాట యేర్పరచి యీప్యాట మధ్యమందున ఆరు బురుజుల ఖిల్లా కట్టుకొని ఆఖిల్లాలో వుండి కొన్ని దినాలు అధికారం చేసినారు. అప్పుడున్ను సదరహి చుబ్బరాఘవయ్య జమీదారి చేస్తున్న యీమిరాశిలో కుండాసుభావారికి పేషకసుయిస్తూ వుండెను. తదనంతరం అతని అన్న అయిన చంద్రిమవుళిగారు ప్రిభుత్వాన్కి యేర్పడి జమీదారి చేస్తుంన్నవుండి యీకొండవీడు వినుకొండ బెల్లంకొండ వగైరా శీమలు భరించేటందుకు శక్తిల్యాక యీ కొండవీడు శీమ మూడు వంట్లుచేశి మానూరివారు మాణిక్యరావు వారికి ౨ రెండు వంట్లుంన్న వకవంటు తాముంన్న పుచ్చుకొని యీప్రికారంగా కొన్ని దినములు ప్రిభుత్వం చేశినారు.

శాలివాహన వర్షంబులో ౧౬౪౦ అగునేటి(1718A.D) హేవళంబినామ సంవత్సరమందు యితనితంమ్ముడయిన రామలింగన్నగారు జమీదారి ప్రిభుత్వం చేస్తువుండగా అపుడు యీగుంటూరి చుట్టును కేవల అరణ్యంగా వుండేది. అప్పుడు సదరహి పేద రామలింగన్నగారు యీఅరణ్య యావత్తున్ను సదరించి యీగుంటూరికి పశ్చిమభాగమందు రామచంద్రపురమనే అభిదానంచాత వక అగ్రిహారం కట్టించి దక్షిణ దేశాలనుంచి అనేక గోత్రిబ్రాంహ్మణులు పిలిపించి వాండ్లకు సర్వాగ్రిహారంగా యిచ్చి మరిన్ని అనేక మందికి యీశీమలో వృత్తి స్వాస్త్యాలు యిచ్చినారు. యీరీతిగా యీపెదరామలింగన్నగారు వారి శాలివాహన శక వరుషంబులు ౧౬౬౦ దాకా జమీయేలినారు. తదనంతరం యీయన అన్న అయిన సూరంన్న గారు రెండ్డు సంవత్సరములు భూమి చేశినారు. వారి తదనంతరం వారి జేష్ట అయిన చిననరసంన్నగారు యేడు సంవత్సరములు జమీ అనుభవించినారు. ఆమీదట యీయనతమ్ములయిన చినరామలింగన్న గారు ప్రిభుత్వాన్కి ఆరంభించి భూమి చేస్తూవుండగా పూర్వంన ప్రికారం యీశీమ యెథావిధిగా సమస్త పూజోత్సవములున్ను భూమి యీరీతిగా పన్నెండు సంవ్వత్సరములు జమిచేసినారు. తదనంతరం యీయన పెంపుడు కొమారుడయ్ని జంగన్నగారు ప్రిభుత్వం చేస్తూవుండగా యీశాలివాహన శక వర్షంబులో ౧౬౮౨ లో (1760 A.D)

హైదరాబాదు నుండి శ్యామలదాసు అనే గుజరాతీ సౌవుకారు కుటుంబ సహితంగ్గా వచ్చి యీ జగ్గన్నగారి అనుమతిమీద యీగుంటూరుకివచ్చి యీ గుంటూరికి యీశాన్య భాగమంద్దు యిండ్లు కట్టి అగ్రహారం యేర్పరిచి యిరువయినాలుగు మంది బ్రాంహ్మణులను వుంచి వారికి వెల ౧ కి అయిదు రూపాయిలు పాలు యిస్తుంన్ను వున్నందువల్ల శ్యామదాసు అగ్రహారయనింన్ని రూఢిపడినది.

ఆమీదట యీజంగన్నగారు కొన్ని దినములు ప్రభుత్వం చేశి యీయన పడిపోయే టప్పుడు యీయన కొమారుడు అయినరెడ్డివెంకటాద్రినాయడు మూడు సంవత్సరములవాడు గనక యీయనను దగ్గరవుంచుకొని యీజంగన్నగారికి జనక సంమ్మంధమయిన తంమ్ముడు రామన్న గారు ప్రభుత్వం చేస్తూవుండగా వెంకటాద్రి నాయనిగారికి పద్దెనిమిది సంవత్సరములు అయిన తదనంతరం రామన్నగారు యీవెంకటాద్రినాయనింగార్కి తమ వ్యవహారం యావత్తు వప్ప గించి, తన కొమారుడయ్ని పాపయ్య గారిని తంమ్ముడు కొమారుడయ్ని మోశయ్యగారిని వ్యవహారస్తులును సరదార్లు మొదలయ్ని వెంకటాద్రి నాయనింగారికి ముద్రికనిచ్చిఅప్పగింతపెట్టి తాము శరీరం చాలించినారు.

తదనంతరం శాలివాహన శక వరుషంబులు ౧౭౦౪ (1782 A.D) వెంకటాద్రి నాయనింగారు ప్రభుత్వానికి యేర్పడి ప్రభుత్వం చేస్తున్న సుభావారి వ్యవహారంవున్న మట్టుకు వారికి సహాయం చేస్తున్న వారి వ్యవహారం చక్కపెట్టుతున్న వుండగా అనుగ్రహం మన్నే సులతాను బహదరు అనే ఖితాబున్నుయిచ్చి యింకా ఆనేక బహుమతులు యిచ్చి నడిపించినారు. ఆమీదట కుంపిణీవారి అనుగ్రహం వల్ల అనేక పాళ్యాలు జయించి వారి అనుగ్రహం సంపా యించుకొని యిష్టిదాయలగాయతు ముప్పై అయిదు యేండ్లు ప్రభుత్వం చేశినారు. ఆమీదట శాలివాహన శక వరుషంబులు ౧౭౩౧ అగునేటి విళంబి సంవ్వత్సరం యీగుంటూరి కాపరస్తుడు చమిట వెంకయ్య అనే వాడు యీ గుంటూరి అగస్తేశ్వర స్వామివారి గుడికి యీశాన్యభాగ మందు కళ్యాణ మంటపం కట్టి శాసనం వేశినాడు.

యిప్పుడు యీఅగస్తేశ్వర గోపాలస్వామివారికి కుచళ్లు పొలం నిత్య నైవేద్యానికి నడిపిస్తున్నారు.

మొగలాయీ అయిన పిమ్మట హైదరాబాదు సుభావారి తరపునుంచి యీముర్తుజాం నగరానికివచ్చిన హాపీముల తహశీలు పేర్లు:

## హాపీముల తహశీలు పేర్లు :

౧ రాజబాలకిషన్
౧ జాతిజతి బెగు
౧ యిసమొహద్దినుఖాన్
౧ మసన్మమ్మవన్ఖాన్
౧ మొహతరింఖాన్
౧ సహెబుజాదా
౧ వరజుల్లాఖాన్
౧ ముశ్యేమరతన్ము శెలల్లి పరాశీలు
౧ యొపురా పాదుషా
౧ నవాబు హసనల్లి ఖాన్
౧ మీరుయిసమలీఖాన్
౧ మీరు అజ్జాను షా
౧ షకురుల్లాబెగు

వీరి దినాలలో కోకోణి కొక్కిట్టినది.

నవాబు మనసూరు జంగు యితను అదవనిలో వుండే ప్రభుత్వం చేస్తూవుండును యీ శీమ యావత్తు అదవలి కింద చెల్లుతూ వుండెను. యితని తరుపునుండి వచ్చిన హాకీములపేర్లు.

౧ రాజబిజన్‌ఖాన్ ౧ రాజాబహదరు

౧ ఖానుసాహెబు ౧ బిసరాజా

౧ మీరు సాహెబు యితనుడికవీసుతోటి యుద్ధంచేశి చచ్చినాడు.

౧ తాబుడిఖాన్ ౧ షత్తుల్లాఖాన్

౧ మహంమ్మదుయకరాంఖాన్ యిగుంటూరిలో ఆయ్యేధాన్యం తహశీలు వడ్లలో

రామసాగరాలు కుసమలు మోటబావులకింద అయ్యేది.

జామతోటలు, నింమ్మ, దానింమ్మ వెలగ వగైరాలు

బొబ్బరలు మిన్ములు

అనుమలు పెసలు

వులివలు తమిదలు

శనగలు కొఱ్ఱలు

ఆమెదాలు భామలు

# గుండ్డవరం

కైఫియ్యతు గుండ్డవరం తాలూకే రాచూరు, యిలాకే మల
రాజు వెంకట గుండ్డారావు స్న ౧౨౨౭ ఫసలీ (1817 AD)
మజ్కూరి అగ్రహారీకులు వ్రాయించినది.

పూర్వం నుంచ్చి యీ గ్రామానికి గుండ్డవరం అనే వాడిక వున్నది. శాలివాహన శకం ౧౪౪౨ (1520 A. D.) అగునేటి విక్రమ సంవత్సర కార్తీక శుద్ధ పుణ్యదివసమంద్దు తుంగభద్రానదీ తీరమంద్దున శ్రీ విరూపాక్ష స్వామి వారి సన్నిధానమంద్దు ఆపస్తంభ సూత్రులున్ను, యజుశ్శాఖాధ్యాయనులున్ను కౌండిన్యసగోత్రులున్ను యజనాది షట్కర్మ నిరతులైన వెంక్కటేశ్వరావధానుల గారికి శ్రీ మహారాజాధిరాజ రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప కృష్ణదేవమహారాయులుంగ్గారు కొండ్డవీటి రాజ్యములో గొడవర్తి గండ్డవరం యీ రెండ్డు గ్రామాదులు అష్టభోగ సహితంగ్గా దానధారపూర్వకముగా అగ్రహారములుగా యేపర్చరచి తామ్రశాసనములు లిఖింప్పచేశి ధారాగ్రహితముగా యిచ్చినారు గన్క వేంక్కటేశ్వరావధానులు విజయనగరానుంచ్చి వచ్చి కుటుంబ్బ యుక్తముగా అగ్ని హోత్రముతో గూడ గొడవర్తి గుండ్డవరం అగ్రహారంలో ప్రవేశించ్చి యాగానుష్ఠాన సత్క్రియలు జర్పుకొంటూ నిరతాన్న దానపరులై సదరహి శకం లగాయతీ శాలివాహన ౧౫౦౦ శకం (1578 AD) వరకు కృష్ణరాయలు, అచ్యుతరాయలు, సదాశివరాయులు, రామరాయులు, శ్రీ రంగ్గరాయులు, వారిప్రభుత్వము వరకు అనుభవించినారు. తదనంత్తరం దేశం మ్లేచ్ఛాక్రాంత మాయగనుక పయిన వ్రాశ్ని వెంక్కటేశ్వర అవధానుల కొమారుడయన అన్నప్ప అవధానులు ఆయనకొమారుడు వెంక్కటనారాయణ యీయన కొమారుడు వుపేంద్రుడు, వెంక్కటనారాయణ వీరుల పాదుషహా అయ్ని మల్కి విభురాంసుల్తాను అబ్దుల్లాతానీషా అలంగ్గీరు మొదలైనవారు శాసన పత్రికలు విమర్శించ్చి అవిచ్ఛిత్తు జర్గించ్చినారు. సదరహి మొగలాయి ఆరంభములో యీ గ్రామాదులు రెండ్డుంనూ గుంట్టూరి సముతులో దాఖలు చేశినారు.

స్న ౧౧౨౨ ఫసలీ లో కొండ్డవీటి శీమ మూడు వంట్లుచేశి జమీందారులకు పంచ్చి పెట్టేయడల యీ గ్రామాదులు రేపల్లె తాలూకాలో దాఖలు అయి రమణయ్యా మాణిక్యారాయునింగ్గారి వంతు వచ్చినది గన్క రమణయ్యా మాణిక్యారాయునింగ్గారు ప్రభుత్వం చేస్తూ పయ్ని వ్రాశ్ని అగ్రహారీకులయిన క్రిష్టమ్మ పాపంభట్టు యీ అగ్రహారాలకు సాలు ౧ కి అయిదు వరహాలు శ్రోత్రియం చొప్పున నిర్నయించినారు గన్క రమణయ్యగారు, మల్లన్నగారు, శీతన్నగారు, గోపంన్నగారు, సదరహీ ఫసలీలగాయతు స్న ౧౨౧౬ ఫసలీ (1806 AD) వరకు అగ్రహారాలు జరిగించినారు. తదనంత్తరం పయ్ని వ్రాశ్ని శీతన్నగారి కొమారుడైన జంగ్గంన్నగారు ప్రభుత్వానకు వచ్చిరి గన్క వారి దివాను అయ్ని కోటంరాజు

వెంక్కన్నపంత్తులు అగ్రిహారీకుల మీద గిట్టమి చాత అగ్రిహారములు నడుపకుండ్డా చేశినారు గనుక సదరహీ అగ్రిహారీకులు కరిణీక యాజమాన్యత్వంలో వుంట్టూ వుండ్డిరి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౧౮౨ ఫసలీ (1772 AD) వర్కు జంగ్గంన్నగారు ప్రిభుత్వం చేస్తూ వుండ్డగా యితని తంమ్ముడైన తిరపతి రాయణింగారు కత్త్రపడి తాలూకా చరిసఖం పంచుకునే యడల గండ్డవరం అగ్రిహారం రాచూరి తాలూకాలో దాఖలు అయి తిరుపతి రాయణింగారి వంత్తుకు వచ్చినది. గొడవర్రి మాత్రిం రేపల్లె తాలూకా క్రింద జంగ్గన్నా రాయణింగారు ప్రిభుత్వం చేశ్ని మీదట యియన కొమారుడయ్ని భావన్నా మాణిక్యరాయినింగారు ప్రిభుత్వానకు వచ్చి సదరహి గ్రామంలో ప్రిభవసంవ్వత్సరమంద్దు ఆలయం కట్టించి మల్లేశ్వరుడనే లింగమూత్తిని ప్రితిష్ఠ చేశి చేబోర్రిలు యోగానందం అనే పూజార్ని అర్చకత్వానికి నిర్ణయించ్చి యీద్దేమునికి నిత్యనైవేద్యదీపారాధనలు జర్గుగలందులకు కుచ్చల పొలం యినాం యిప్పించినారు గనుక జర్గుతూ వుంన్నది. కాళయుక్తి నామసంవ్వత్సరములో మజ్కూరికాపు అయ్ని మంకెన కొండ్డప్ప అనే అతను గ్రామమధ్యమంద్దు విష్ణుస్థలం కట్టించి శ్రీ వేణుగోపాలస్వామి వార్ని ప్రితిష చేసి పుసులూరి శేషయ్య అనే విఖనసుణ్ని అర్చకత్వానకు నిర్ణయించ్చి యీద్దేమునికి నిత్య నైవేద్యదీపారాధనలకు కుంచల పొలం యినాం యిచ్చినారు. తిరుపతి రాయిలింగ్గారి ప్రిభుత్వం వచ్చిన మీదట సదరహీ నిర్ణయ ప్రికారం దేవబ్రాంహ్మణ వృత్తులు జరిగిస్తూ వచ్చినారు తదనంత్తరం యీయన కొమారుడయ్ని అప్పారాయనింగారు శీతంన్నారావు వీరు స్న ౧౨౦౮ ఫసలీ (1798 AD) వర్కు ప్రిభుత్వం చేశి సంత్తతి లేకపోయినంద్ను స్న ౧౨౧౧ ఫసలీ (1801 AD) లో యీ రాచూరి తాలూకా హోసరేబిల్ కుంఫిణీవారు యాలం వేయించినారు గన్కు రాజా మల్రాజు వెంక్కట గుండ్డారాయణింగారు కొనుక్కొని సదరహీ ఫసలీ లగాయతు స్న ౧౨౨౮ ఫసలీ (1818 AD) వరుకు ప్రిభుత్వం చేస్తూ వుంన్నారు.

# గొడవర్రు

కయిఫియ్యతుమౌజే గొడవర్రు వ॥ గుండ్డవరం సంతు గుంట్టూరు సర్కారు ముతు౽జాంన్నగరు తాలూకే రేపల్లె వ॥ రాచూరు

శ్రీ గణేశాయనమః। నమస్తుంగశిరఃచ్చుంబ్చి।
చంద్రచామరిచారితే। త్రైలోక్యనగరారంభ।
మూల స్తంభాయశంభవే॥

1. శ్లో॥ నమస్తుంగశిరశ్చుంబి చంద్రచామర చాలితే।
త్రైలోక్యనగరారంభ మూల స్తంభాయ శంభవే॥

తా॥ ఇది యీశ్వరస్తుతి॥ శిరోభూషణముగానున్న చంద్రుడని వింజామరచే విసరబడు చున్నవాడును - ముల్లోకముల దృష్టికి మూల స్తంభమైన శంభునకు నమస్కారము—

2. శ్లో॥ హరేరిలోకతా రస్యదంష్ట్రద ... పాతువః।
వేమాద్రి కలశాయత్ర ధాత్రిశ్చాత్ర శ్రియంద...॥

* శ్లో॥ హరేర్విలోలతారస్య దంష్ట్రాభాసశ్చపాతువః॥
హేమాద్రి కలశాయత్ర ధాత్రిర్యత్ర శ్రియం౽దధుః॥—అది వరాహస్తుతి

తా॥ కదలాడు కన్నుగుడ్లు గలిగినట్టి విష్ణుమూర్తి వరాహావతారము నెత్తి యుండ నాయన దంతకాంతులు మిమ్ము రక్షించుగాక! మేరుపర్వత శిఖరములు - భూమియునే విష్ణు దంష్ట్రంకురములపై నుండెనో ఆ పరమాత్మయని భావము—

3. శ్లో॥ కళ్యాణౌనాయాస్తుతద్ధామ ప్రత్యూహతి మిరాపహం।
యద్గజోప్య గజోద్భుతం। హరిణాపిచ పూజ్యతే॥

* శ్లో॥ కల్యాణాయాస్తుతద్ధామ ప్రత్యూహ తిమిరాపహమ్।
యద్గజోప్యగజో ద్భూతం హరిణాపిచపూజ్యతే॥ —గజపతిస్తుతి

తా॥ ఏమహాత్ముడు గజముఖుడయ్యు అగజాసుతుడు (పార్వతీ తనయుడు) అయ్యెనో, హరిహరాదులకుగూడ పూజ్యుడయ్యెనో అట్టివిఘ్నతిమిర హరియైన వినాయకుని తేజస్సు కల్యాణ ప్రదమగుగాక।

4. శ్లో॥ అస్తీహరమయాద్దేవై ర్మథ్యమానం న్నవాంబుధేః।
నవనీతమివోద్భూత। మవనీతతమోపహాః।

* శ్లో॥ ఆసీత్సహరమాదేవ్యా మద్య మానోనవాంబుధైః।
నవనీతమివోద్భూతం అవనీగతమోపహమ్॥

తా॥ కౌస్తుభమేఘములచే మథింపబడిన పాలసముద్రములోని నవనీతమువలెను నలక్ష్మీ దేవితోగూడి భూతలాజ్ఞానాంధకారమును దొలగించెడి విష్ణువులక్ష్మితో నుండెను.

5. శ్లో॥ దాతస్యాత్రినయస్త సోఖిరతులై రక్షథక నామాభుధః।
పు...శ్యరసాపురూరు వాభుజాలై రాయుద్వేషాం। నిష్నుతః।
తస్యాహుః పౌరుషోస్యతస్య పురుషోజజ్ఞెయయాతిక్షితే।
స్థాత స్తస్యతు...నిభః శ్రీ దేవయానీఫలైః।

* శ్లో॥ దాతాసోఽతినయ స్తపో ఖిరతిమార్ రక్షార్థ నామాబుధః।
పుజ్యోఽ సౌచపురూరవాః భుజబలై రాయుద్విషాంనిష్నుతః।
తస్యాసీత్పురుషోత్తమస్సు తనయోజజ్ఞేయయాతిః క్షితౌ
స్తుత్య స్తస్యతుకామ దైవత నిభః శ్రీదేవయానిఫలైః॥

తా॥ మంచిదాతయు, నీతిజ్ఞుడు తపోభిరతిగల రక్షయ్య అనునవ్వర్థనాముడు గలడు- అతడు పురూరవునంతటివాడు, శత్రుసంహారుడైన యాతనికి దేవయాని వలన యయాతి యనువాని వలె మన్మథసన్నిభుడైన వాడొక సుతుడుదయించెను.

6. శ్లో॥ తద్వంశేదేవయానీ॥ ... తిమ్మభూ...
యశస్వీతు నృపేంద్రిషు। యధాః కృష్ణర...న్వయే
తతోభూద్బు...। శ్వరంక్షితిపాలకః॥
త్రినమగుణభ్రంశం। మౌశీరత్నంమహి...
పరనాదుదభూత్తస్మా। నరసావనిపాలకః।

* శ్లో॥ తద్వంశే దేవయాన్యాం తిమ్మభూపో... యశస్విని
నృపేంద్రేషు...యథాకృష్ణః...అన్వయే.
తతోభూధరం .. క్షితిపాలకః.
అత్రినయగుణభ్రంశం... మౌశిరత్నంమహి...
.. తస్మాన్నరసావనిపాలకః॥

తా॥ అట్టియుత్తమ వంశములో రాజరత్నమనిపించుకొనిన నరసరాజు అనునాతడుదయించెను. (ఈశ్లోకములు పూరింపరానివి—పూరించుట తగదని వదలివేయబడినవి-) దేవక... నంద్దనాత్కా మె...నంద్దనా...। వివిధసుకృతోద్ధారం రామేశ్వర ప్రముఖే ముహుర్మురి... హృదయ స్తానేవ్యధత్త యధావిధి బుధపరివృతిః నానాద యో...విషాంశత్రిభువన జనోద్గీతూద్గీతం। యశః పునరాప్త... కావేరి.. శుభధ్యాబహుళ జలదవాంతావిలంమై వశత్వం జవగ్రాహం— హిత్వాన మితిభుజ బలాంత్తం శరాజ్యం, తదీయ్యం। కృత్యా శ్రీరంగ్గపూర్వం తదపిని జవంశేపట్టణం। యోచభాసి కీతిః స్తంభనిజాయత్రిభువన భువనస్తూయమానాయదానః। చేరంచోళంగపాద్యంత... ధరావల్లభమానభూపం। విద్యాదగంతురుష్కంగజపతి...। ఆగంగా ధీరలంకా ప్రథమ చరమభూత్క...తాంత్తస్తాతః। క్షోణిపతినాం నిజమివశిరసాం యోవ్వతా నీతి। తిషా... జీనద్ధిక్తిగతాదేవ్యాః। కౌసల్యా శ్రీసుమిత్రి... హం దాత్రిత్తస్మాత్వంక్తి రధా

దివ్య ఫికావినయిన రామ లక్ష్మణావి వనంద్దదౌ। జాతావీరనృశింహేమ్మం రేరత్న శింహాసన దాత్రిః కృష్ణా...। చీర శ్రీనార శింహాస్యస్తః। రిత్యార్నిత్యం నిరస్వనృగల నహా...

హనవ్వరన్నం మద్దాన్యార్...

రామమేరవనిసుతస్త్వైర...

చంచలాంచ ఛిలహృదయమా...

వర్జ్యానాజ్యంశశాన। నానాదానాని కాషీర్త్రసతను। వవిరూపాక్ష దేవస్థాశ్రీకాళహస్తి శితుం ... నగరె శ్రీవెంకటాద్రి చకాం ... శైలేమహతిహరి ... శే సంగ్గమేచ। శ్రీ...ంభకొణేహతతము...మహనందితి...। కణేర్రామసేతా జగతి తదితరౌష్యశేషేషు। పుణ్యం... విధబహుళ మహదానవారిత్రి... ఖురరజక్ష్యష్య ... భాధిమగ్న షారత్రి।...దాద్యత్తరకులిశ...త్కంథి తాకుంతితోభూత। బ్రింహ్మాండం విశ్వచక్రింఘటీ మృదిత మహా...తకురత్నధెనుంసపాం భాదంచ్చకం చ్చక్షితి రుపాలతికె కాంచ్చసంకాంధేనుం। స్వ...ష్మాం యోహిరణ్యాశ్చరథమపితు లాపూరుషం సహస్రిం।... మంవాహే మగ్నభర్ం కనకకంరథం సంచలాంగత్యతాని...పాత్రిజ్యం ప్రిజాస్య నిర్విఘ్నం రాజ్యేదాత్రిని వశాశితుం। తస్మింగణేనవిఖ్యా...క్షతేరిందేద్రిది మంగతే। తతాస్యదాద్యవీర్య। శ్రీకృష్ణరాయ మహీపతిః। బిభర్త్రి మణికేయూర। నివిర్శేష మహీభుజౌ। కీర్త్యార్యస్య సమంతతః...ప్రిసృత। యావిశ్వంరుచైక్యం। శంకకుపురాపురారివభవత్వా తేక్షణంపాత్రియశః। పద్మాక్షపిచతభుర్జా జనిచతుర్వ్యాస్యా...కాశీఖడ్గపుదాద్రి మూచ కమలాంపిణాంజరాణీ కరే...శత్రూణా సమేత... దతదతిరుషాకింన్ను సప్తాంజ రాశీనా... నినాతు రంగ్గాంతృపిత...మతి ధూళికాళిస్యమంతాత్ సంశావ్య ..తత్ప్రి తినిధి జలధిం శాణికాయోపిధత్రె। బ్రింహాండ్ల... శ్రీముఖంని...మహదానతా నైరమియః। మర్ధతా మధ్ర్సాధాశ్రీయ... సుసచిరంభుజనాషు త్యవంత్య పాత్రియః వోవిధత్రె రాలయార్ దేవతానాం। తత్త్రదిదం... దపతె వైరంకితంస్తత్రి... శ్రీస్తంభాకం। జాతప్రి తిష్టాం...వృతను తభువియో... శంకషాగ్రార్ం కాంచ్చీశ్రీ... శం... చలకనక సభా వెంకటాద్రిషు పుష్యావత్యార్వత్ర్యసర్వేష్వత... తనుత విధి వద్భ్యాయ సేశ్రియ సేయం। దేవస్తానేషు తధేర్ష్వ...కతులాపూరు షా...నినానాదా నాన్యేవో షదానైరపిన...ఛిత్రైరాగ యోక్తానితాని। రోషకృత ప్రతిపార్తివదండ్ల। శే...తిరక్షణ శౌండః। భాషగత బ్రత మాయర గండః। పోషక శౌండ్డః। రాజాధిరాజస్సత్యుక్తా। యోరాజా...మూరు రాయ రగండ్డశ్చ పరకాయ భయం స్కరః। వి...సురత్రాణో ద్మప్తశాదూర్మదర్నంః। వీర ప్రితాప యిత్యాది। బిరుద్రైరుబి త్రైర్యుతః। అలోక మహారాజ జయ జీవేతి వాది భిః। అంగ్గవంగ్గ కళింగాద్యైః। రాజభిః స్సేవ్యతెచయంః। స్తుత్యాదౌర్యం...విజయ నగరే నృసింహ వనస్త్రః క్ష్మాపాలాంకృష్ణరాయ... క్షితిపురథరీకృత నిత్యాను...ర్ధం। అపూర్వ పేరిరదాస్త్ర; క్షితి ధరక...కారాచహోమూ ... దాసేతారర్ది సాధ్యర్శ్రీ.. శకృత్యకీర్త్యా శాతివాహనశకాబ్దేసహస్రె...చతుశ్మతే...చత్వారి శతాపోర్క్రేగణానాం పాత్రిశితే క్రిమాత్। వత్స...మాఘిక్యే...కార్త్రిక నామని శుక్ల పక్షేతు పూర్ణ్ణి యద్దాన దాత్రిద తుంగభద్రానది తీరే విరూపాక్షస్య సన్నిధే, కౌండిన్యగోత్ర... సూత్రిశే...శబ్వెనె...యజుశ్శాఖాధ్యయినె, గుణశాలినే...జనాదిని...తాయమహాత్మనే... దద్ధర్మనీయ...మయవేదినే, పద వాక్యప్రియా...సరస్వాత్వాదరస్వనే చంద్రిశేఖర పాదాబ్జ

చంచరకాయనాత్మనే. పిపశ్చితే చతుర్వేద వందినే, జతా...నేవ్యాఖ్యాతాఖిల శాస్త్రీయ విఖ్యాతాయమహౌజనే, అన్నం...దంద్రాయ వెంకటేశ్వర సూరయె శ్రీ కొండపీటి రాజ్యేతు వేల్నాండ్క స్థలవాసి నం గుండవరాన్కు వారి మేర హద్దులు—

ఆడమూడి పిమత్తాదొరవర్త్యోత్తర పశ్చిమాతటాకాంన్నల్లకుంట్వాభ్యాం ప్రాశ్చిమా శాముపస్థితం, ఆడమూరి మహా గ్రామాదాగ్నేయం దిశే యాస్థితం॥ తటాకాద్రావలె కుంటా దక్షిణస్యాంది శస్థితం గ్రామంచ నారాకోడూరో నైరృతీందిశ మాస్థితం। నారాకోడూరు చేబ్రోలు సీమం త్యాబితాత్॥ లంకుమాకుండివిఖ్యాతా...దరిపశ్చిమం...చశౌ్రి...మేకంగ్రామం-త్యవాప్తంవాయు...వీరశేటి తథిదాకాం। ...చదిశమాస్థితం। ...తదుత్తరం గారుప్రత్యపాగ్రి... కతురదక్షిణే కోపితః। సంప్రాప్త మాశామైశానీం సర్వ సస్యాభశోభితా। కృష్ణారాయపురం...నామ సమన్వితం పూర్వం గుణవరాభిఖ్యం గ్రామం విఖ్యాత ముత్తమం। గొడవర్తిఃకి...ముళ్లపూడి సుసిమా...వేమల్వేపుర పశ్చిమం। అప్సయాఖ్యాతటాకాంచ తదుత్తర దిశ...త్। పైశ్వకుంట సమాఖ్యా చ్రివెంకటాఖ్య తటాక్వయః। ఆతుమూరి మహాగ్రామం ప్రాచీదిశయుపస్థితం। గోపయాఖ్యతటాకం చపూర్వాదిశ్వ...తుంక్రిమాత్। గుండవరం మహాగ్రామ పశ్చిమం దిశమంతధా। వీరశేఖతటాకంచచేబ్రోలు పశ్చిమం దిశమం। శైలస్థనివే శంచ పశ్చిమా దిశమంత్థా। వటవృక్ష తటాకంచదక్షిణాదిశ మంతధా॥ గంగనామాఖ్య కుంటశ్చతెరుత్యోత్తర దిగ్విషు। పశ్చిమం చజగామశ్చ। అప్పయాఖ్యతటాక కాటంతం। కృష్ణరాయపురం చేతి। ...తినామ సమన్వితం। పూర్వం గొడుమర్త్యాఖ్యాం। గ్రామఖ్యాత ముత్తమం॥ సర్వమాన్య చతుశీమా॥ సంయుతం చసమంతతః నిధిర్నిక్షేప పాషాణ సిద్దసాధ్య జలాన్వితం। అ......గామిసమాయుక్త ఏకభోగ్యం సభూరుహం ॥ నా...తటాకై...కృభారామైశ్చ సంయుతం। పుత్రపౌత్రాభిభోగ్యంచ శ్రీమాణాచంద్రతారకం। దానసాధ మనస్యాపి విక్రమాస్యాపిశోభితం। ...తప్రియత స్నిగ్దైః। పురోహిత పురోగమైః। వివిధైర్బుధశ్చేత త్పధికై రపి...కృష్ణదేవమహారాజ యోమానవయ్యో మనస్వినాం। సవా...దదారాపూర్వకంద త్తీవాన్ముఖ...స్యాపాదసి...దిషుప్రాచ్యాదిషు క్రిమాత్, తత్తచిహ్న సమాయుక్తం...భాషయా...స్యశాసనముద్రక త్రివేభవనవానిద కస్యచం...పిదేవశ్చకృష్ణం...రాయ శాసతేసభా। ...ఆభాణం మృదు సందర్భం తదితంతామ్రశాసనం కృష్ణదేవ మహారాయ శాసనాన్మల్లిణాత్మ...ష్ణాశ్రీవామనాచార్యార్య లిఖ్యాం తామ్రశాసనం। గానపాలన యోర్మధ్యేదా, శ్రేయోనుపాలనం దానాత్స్వస్వర్గయ వాప్నోతి పాలనాదచ్యుతం పద్యం॥ స్వదత్తం ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనం। పరదత్తా పహరేణే స్వదత్తం నిష్ఫలం భవేత్। స్వరతా...యోవహంతి వసుంధరాం। షష్టింవర్ష సహస్రాణ విష్టాయాం జాయతేక్రిమిః ఏకైక భగినీలోకేసర్వేషా మేవభూభుజాం॥ నభోజ్యా కగ్రాహ్యావిప్రదత్తావ సుంధరా। సామాన్యోయోయమ స్యేతు...ణాంకాలేక...పాలనీయ్యోభవద్భిః। సర్వానితాం...నంప్రార్థివేందా। యోభూ యాచితే। రామ...శ్రీవిరూపాక్షస్వామీసీవే కలవు.

స్వస్తిశ్రీ శాలివాహన శకవరుషంబ్బులు ౧౪౪౨ (1520 A D) అగునేటి విక్రమ సంవ్వత్సర కార్తీక శుద్ధ ౧౨ లుపుణ్య దివసమంద్దు తుంగ్గభద్రానదీ తీరమంద్దు విరూపాక్షస్వామివారి సంన్నిధానమంద్దు అపస్తంభ సూత్రులుంన్ను యజుశ్శాఖాధ్యయనులుంన్ను కౌండిన్యస గోత్రులుంన్ను। యజనాది షట్కర్మ నిరతులుంన్న అన్నం భొట్ల వెంక్కటేశ్వ

రార్యులు గారికి శ్రీమద్రాజాధి రాజ మహారాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప కృష్ణదేవమహారాయలుంగారు కొండ్డవీటి రాజ్యములో చేరినగొడవర్తి గుండ్డవరం, యీరెండ్డు గ్రామాలు అష్ట భోగ సహితంగ్గా దానధారాపూర్వకముగా అగ్రహారములు చేశి తామ్ర శాసనములు వ్రాయించి యిప్పించి ధారాగ్రహీతం చేశిరిగన్కు వెంక్కటేశ్వరార్యులు విజయనగరంన్నుంచి వచ్చి కుటుంబ్బ యుక్తముగా అగ్నిహోత్ర ములతో కూడా గొడవర్తి గుండ్డవరములు అగ్రహారములలో ప్రవేశించ్చి గృహనిర్మాణ ములు చేస్కుని యాగాధ్యనుష్ఠానాది సత్క్రియలు జరుపుకుంట్టూ నిరతాన్నదాన పరులైన సదరహిశకములగాయతు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 A. D) వర్కు కృష్ణరాయుల అమ్యుతరాయలు, సదాశివరాయులు. రామరాయలు శ్రీరంగ్గరాయలు, వారి ప్రభుత్వం వర్కు అనుభవించ్చినారు.

తదనంతరం దేశంమ్లేచ్ఛాక్రాంత్తమాయ గన్కుపయిని వ్రాశ్ని వెంక్కటాచార్యులు గారి కుమాళ్లు అయ్ని అన్నప్ప అవధానులు, అయ్న కొమారుశు వెంక్కటనారాయణ, యీయన కొమారుడు వుపేంద్రుడు వెంక్కటనారాయణ వీరలకు పాదుషాహోలు అయ్ని మల్కి విభురాం సుల్తాను అబ్దుల్లా తానేషా అలంగ్గిరు మొదలయినవారు శాసనపత్రికలు విచారించ్చి అవిచ్ఛిత్తుగా జర్గించినారు. సదరహి మొగలాయీ ఆరంభంలో యీగ్రామాదులు రెండుంన్ను గుంటూరు సంతులో దాఖలు చేశినారు. స్న ౧౧౨౨ ఫసలీ (1712 A. D)లో కొండ్డవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదార్లకు పంచ్చిపెట్టే యడల యీగ్రామాదులు రమణయ్యామాణిక్యరాయు నింగ్గారు ప్రభుత్వం చేస్తూ పయిని వ్రాశ్ని అగ్రహారీకులయ్ని వెంక్కట నారాయణ కొమారు డయ్ని రామ కృష్ణంమకొడుకు పాపరాజుకు వంత్తువచ్ని రేపల్లె తాలూకున దాఖలు అయ్నది గన్కు రమణయ్యగారు యీఅగ్రహారంకు పొలం ౧ కి వో ౫ వరహాలచొప్పున శోత్రి యంగ్గా యెర్పరిచి రమణయ్యగారు మల్లంన్నగారు, శీతంన్నగారు రామంన్నగారు సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౧౬ ఫసలీ (1 06 A.D.) వర్కు సావరాల్కు అగ్రహారం జర్గించ్చినారు.

తదనంతరం పయిని వ్రాశ్ని శీతంన్నగారి కొమారుడయ్ని జంగ్గంన్నగారు ప్రభుత్వాన్కు వచ్చిరి గన్కు వీరి, దివాను అయ్ని కాటం రాజు వెంక్కట పంత్తులు అగ్రహారీకులమీది గిట్టమి చాతను అగ్రహారములు నడవకుండ్డా చేశినారు గన్కు పయ్ని వ్రాశ్ని పాపరాజు కుమారుడయ్ని వెంక్కటాచలం, వుపేంద్రుడి మనుమడయ్ని వెంకట రాయుడు వీరు కరణీక ధర్మం జ్ఞాతి వర్గంతో కూడా అనుభవించ్చిరి గన్కు వారి కొమాళ్ళు అయ్ని అచ్చంన్న వెంక్కటేశం అనుభవిస్తూ వుంన్నారు. సదరహి జంగ్గంన్నా మాణిక్యరాయునింగారు సదరహి ఫసలీ లగాయతు స్న ౧౧౮౨ ఫసలీ (1772 A.D.) వర్కు పద్నాల్గు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశ్ని తాల్కు తమ్ములయ్ని తిరుపతిరాయునింగారు కలతపెట్టిరి గన్కు తాలూకా చేరి సఖంగ్గా పంచ్చుకునే యడల గొడవర్రు జంగ్గం మాణిక్యారాయునింగారి వంత్తు వచ్ని రేపల్లి తాలూకాలో దాఖలు అయ్నది. జంగ్గంన్నా మాణిక్యరాయునింగారి వంత్తువచ్చ్నగోడవర్తి కి, స్న ౧౨౦౧ ఫసలీ (1791 A.D.) వర్కు వారి ప్రభుత్వం జరిగినంతట వారి కొమాళ్లు అయ్ని భావంన్నా మాణిక్యారాయనింగారు ప్రభుత్వానకు వచ్చినారు. మజ్కూరి కరణమయ్ని అన్నంభట్లాన్వయ ప్రతినామ ధేయమయ్ని గుండ్డవరపు వెంక్కటేశం ప్రభవ సంవ్వత్సర

ములో గ్రామమధ్యమందు శివాలయం కట్టించ్చి శ్రీమల్లికార్జున స్వామివారిని ప్రతిష్టచేశి చేబ్రోలు యోగానంద్దం వీరయ్య అనే పూజారిని అర్చకత్వానకు నియమించ్చినారు గన్కు యీదేవునికి నిత్యనైవేద్య దీపారాధానలకు జర్గగలందులకు, ౧ కుచ్చల పొలం యినాము యిప్పించి యిదివర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు. కాళయుక్తి నామ సంవత్సరములో మజ్కూరి కాపు అయ్ని మక్కెకొండప్ప అనే అతను గ్రామ మధ్య మందు విష్ణు స్తలం కట్టించ్చి వేణుగోపాలస్వామివారిని ప్రతిష్ఠచేశి పుసులూరి శేషయ్య అనే విఖానసుండ్ని అర్చన చేశేటందుకు నియమించ్చినారు గన్కు నిత్యనైవేద్య దీపారాధనలకు కు౦ ౧ పొలం మాన్యం యిప్పించినారు. యిది వరకు ప్రభుత్వం చేస్తూ వున్నారు. తిరుపతి రాయునింగారి వంతు వచ్చిన గుండ్డవరం వారి ప్రభుత్వంలో శోభకృత సంవత్సరములో మజ్కూరి మిరాశీ దారుడయ్ని గుండవరపు లచ్చంన్న గ్రామ మధ్యమందు విష్ణు ఆలయం కట్టించ్చి వేణుగోపాల స్వామివారిని ప్రతిష్ట చేశి అర్చన చేశేటందుకు కారెంచేటి అప్పయ్య అనే అర్చకుండ్ని నియమించ్చి నారు గన్కు యీస్వామివారికి నిత్యనైవేద్య దీపారాధనలకు జరగగలందులకు కుచ్చల పాతిక పొలం మాన్యం యిప్పించ్చి తిరుపతి రాయునింగారు వీరి కొమాళ్లు అయ్ని అప్పారాయునింగారు శీతంన్నగారు స్న ౧౨౦౮ ఫసలీ (1798 A.D) వర్కు ప్రభుత్వం చేశి సంత్తు లేకుండా పోయిరి గన్కు జంగ్గంన్నగారి కొమారుడయ్ని భావంన్నగారు స్న ౧౨౧౧ ఫసలీ (1801 A.D.) వర్కు అధికారం చేశ్ని తర్వాత మహారాజశ్రీ కుంఫిణీవారు తాలూకా యాలం వేయించ్చిరి గన్కు రాజా మలాౕజు వెంక్కట గుండ్డా రాయునింగారు కొనుక్కుని సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౨౨ ఫసలీ (1812 A.D.) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమాకు–గ్రామం గుడికట్టు కుచ్చళ్లు—౩౫

కిమ్నిహాలు—

౦ ४ ౦ గ్రామకంఠం

౧ ४ ౦ చెరువుల ౨ కి—

పాపరాజు వేయించ్చిన తోటలు —

౦ । ౦ మక్కె కొండ్డయ వేయించ్నిది—

౦ ४ ౦ వనంత్తోటలు ౨ కి—

౦ ౬ ౭ డొంక్కలు—

౨ । ౭

గ్కాతతింమ్మా —— ౩౨౦४౭

......అక్కెవర్పు వెంక టేశం——

............

౦ ४ ౦ సీమంచి వీరేశం నుంచిన.........

రిమార్కు గుండ్డవరం గ్రామం గుడికట్టు కుచ్చళ్లు – ౩ ౨

కిమ్నిహాలు ——

౦ ౹ ౦ గ్రామ కంఠం—

౦ ౼ ౦ చెరువులు ౨ కి

౦ ౻ ౦ గుండ్డవర్పు వెంక్కటరాయడు వేయించ్నిది.

౦ ౹ ౦ బిగురుపాటి శేషయ్య వేయించ్నిది.

౦ ౪ ౨ డొంక్కలు —

——

౧ ౪ ౨

గ్కాతతింమ్కా — ౩ ౦ ౼౨

యినాములు ---

•••... కవర్యు వెంక్కటేశం

• • • • • • . • • • • •

లూ ... ఒట్టి......

నరసయ్య ......అ...న్న...

......మంద్దేటి వెంక్కటేశంకి ——

౦ ౼ ౦ అట్టూరి శ్రీరామమూర్తి వెంక్కంన్న

౨ స్వామి వాలర్కు——

౧ మల్లేశ్వరస్వామివారికి---

౦ ౻ ౦ చెర్వు మాన్యం---

౦ ౼ ౦ పిల్లలమర్రి వెంక్కయ్య లక్ష్మయ్య

ఆద్రి ర్బొట్లు వగైరాలకు---

౦ ౻ ౦ మల్లాది పుంట్టయ్యకు ---

౦ ౻ ౦ యీదక్షిణా మూర్తికి——

౦ ౻ ౦ అంబ్బటపూడి వెంక్కట నర్సుకు—

౦ ౻ ౦ నోరి పాపయ్యకు

——

౨ ౹ ౨ అయ్ని

౦ ౹ ౨ భజంత్రీలకు

——

౨౧౨ గ్కాతతిమ్మా——౨౫ ౹ ౦

రాజాగారి సావరం౨

గ్కాతతిమ్మా — ౨౩౫ ౹ ౦

అనవటుకింద్ను చేర్రోలు అనంత్తవరం

గొడవర్తికి——-౧౨

తతింమ్మాశేరి—౧౧౹౦

యినాములు

౧ కరణాలు నరసంన్న అచ్చంన్న వెంక్కయ్యా వగయిరాలకు

౧ ౪ ౦ దెముళ్ళ మాన్యాలు

౧ । ౦ గ్రామంలో గోపాలస్వామివారికి — —

౦ । ౦ చేబోౖలు సోమేశ్వరునికి —

౧ ౪౹ ౦ కుచ్చళ్లకి———

౧ పిల్లమర్రి వెంక్కయ్యా లక్ష్మయ్యా అర్రిభోట్లు———
వగయిరాలుకు———

౦ । ౦ కుందేటి మల్లెశకు —

౦ । ౦ సామంచ్చి సుబ్బంన్నకు —

౦ ౪ ౦ మల్లాది పుంట్టయ్యకు——

౦ ౪ ౦ భాగవత్తుల శీతంన్నకు——

౦ ౪ ౦ కిళంబ్బి బుచ్చయ్యా అయ్యావాలు గారికి

౦ । ౦ చక్రవత్తుల రాఘవాచార్యులుగార్కి

౦ । ౦ తుంటవల్ల పద్మనాభుడికి---

---

౬ ౪౹ ౦

గ్కాతతిమ్మా ———౨ ౪ ౦కి ———

రాజాగారి సావరం ———౨

గ్కాతతింమ్మా —— ౨ ౨ ౪ ౭

అనవాటు నారం కోడూరు గుండ్డమానికి

గ్కాతతింమ్మా శేరీ ౧ ౧ ౪ ౭

ఆన ౧ ౮ ౧ ౨ (1812 A. D.) సంవ్వత్సరం నవంబ్బరు
వి ౧ ౧ తేది ఆంగ్గిరస నామ సంవ్వత్సర కార్తిక శుద్ధ ౧౧
ఆదివారం ——

# గోరిజవోలు

కయిఫియ్యతు మౌజే గోరిజవోలు సముతు నాదేండ్ల తాలూకే సత్తెనపల్లి సర్కారు మృతుకాజాంన్నగరు రాజా మానూరి వెంక్కట రమణయ్యారావు మజుందారు జమీందారు స్న౧౨౨౨ ఫసలీ (1812 A.D).

ఈ గ్రామాన్కు పూర్వంనుంచి గోరిజవోలు అనే వాడికెవున్నది. గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు శాలివాహనం ౧౦౫౬ శకం (1134 A.D) లగాయతు ప్రభుత్వం చేశేటప్పుడు వీరిదగ్గిర మహాప్రధానులయ్ని గోపరాజురామంన్నగారు శా ౧౦౬౭ శక (1145 A.D) మంద్దు ప్రభువుదగ్గర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు నిన్కయించ్చేయడల యీగ్రామాన్కు శుక్లయజుశాఖాధ్యయనులుంన్ను భారద్వాజస గోత్రులు సంప్రతులు౨కి సావడివారి సంప్రతి గుల్కవారి సంప్రతి ౧ యీ రెంశు సంప్రతులవారికరిణీకం నిన్కయించినారు గన్కు తదాది మొదలుకొని యేతద్వంశజులయినవారు అనుభవిస్తూ వుంన్నారు.

వడ్డె రెడ్డి రాజులు ప్రభుత్వములు శాలివాహనం ౧౦౪౬ శకం (1124 A D) వరకు జరిగిన తరువాతను శా ౧౪౩౭ శకం (1515 A.D) లగాయతు నరపతి శింహాసనస్తుడయిన శ్రీకష్ణదేవమహారాయులు అచ్యుతరాయులు ప్రభుత్వములుచేశిన తర్వాతను సదాశివదేవరాయులు ప్రభుత్వం చేసేటప్పుడు యీగ్రామం తాళ్లపాక తిరువెంగళనాథయ్యంగారికి శాలివాహనం ౧౪౭౮ (1556 A.D) అగునేటి విభవ సంవ్వత్సర శ్రావణ బ ౧౨ గురువారంనాడు అగ్రహారంచేశి ధారాగ్రహితంచేశినారు. తదనంతరం రామరాయలు, తిరుమలరాయులు అధికారం జరిగిన పింమ్మట శ్రీరంగ్గదేవమహారాయులు ప్రభుత్వం చేస్తూ యీగ్రామానకు శ్రీరంగపురమనే అభిధానంచేశినారు (మార్క) కొండపుత్రులయిన జాతకంన్క విరుపాక్షునికె అగ్రహారం యిచ్చినారు.

యిందుకు శాసనములు (గలవు)

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశక వరుషంబులు ౧౪౪౯ అగునేటి యీశ్వర సంవ్వత్సర కార్తీక శుద్ధ శ్రీమద్రాజాధిరాజపరమేశ్వర శ్రీ వీర ప్రతాప శ్రీవీరశ్రీరంగ్గనాటిదేవ మహారాయలు అయ్యవారు రత్న శింహాసనారూఢులయ్యి పృధివీసామ్రాజ్యము చేయుచున్న మార్కకొండ్డ పుత్రుడయిన జాతకంన్క విరూపాక్షున్కి యిచ్చిన ధర్మశాసనం .........

కొండవీటి రాజ్యములోని గోరిజవోలు గ్రామం ప్రతినామధేయమయిన శ్రీరంగరాయ పురయు సర్వమాన్యపు అగ్రహారముగాను పాలించి యిస్తామని ధర్మం యిస్తిమిగన్కు యీ గ్రామాన్కు అష్టదిక్కులుంన్ను శిలా స్తంభాలు తూర్పున సంకురాత్రిపాడు ఆగ్నేయానకు సొలసదక్షిణం నైరుతిభాగానకు జంగాలపల్లె పడమటను నందవరం — పొణుకుబాడు

వుత్తరానకు మెర్కపూడి, యిశాన్యానకు నుదురుబాడు యివి అష్టదిక్కులు యీకగ్రమంగా అగ్రిహారంచేశి యిచ్చినారు గన్కు సదరహి శ్రీరఁగ్గరాయులవారి ప్రభుత్వం శాలీవాహనం ౧౫౦౧ శకం (1579 A.D) వరకు జరిగినది గన్కు ఆగ్రిహారమున్ను జరిగినది. శాలీవాహనం౧౫౦౨ శక (1580 A.D) మందు మల్కివిభురాంపాదుశాహాగారు శ్రీరంగరాయులవారిని జయించి కొండవీటిదుర్గం పుచ్చుకొనేగన్కు అతని తాలూకు అధికారములు దేవస్థానములు పాడుచేశి అగ్రిహారములు తీశివేశి నారుగనుక ఈఅగ్రిహారమున్ను ఖిలపడ్డది.

హాకములు కొండ్డవీటిశీమ సముతు బందీలుచేశేటప్పుడు యీగ్రామం నాదేండ్ల సముతులో దాఖలుచేశి సముతు అమీలు చేదరుదేశపాండ్యాల పరంగా బహుదినములు అమానిమామిలియ్యతు జరిగించినారు. కొండవీటిశీమ జమీదాలక్కు వంట్లుచేసి పంచిపెట్టేయడల యీగ్రామం సరకారు మజుందాలుౕ అయిన మానూరి వెంకన్న పంత్తులుగారివంత్తువచ్చిచిల్కలూరి పాటితాలూకాలో దాఖలు అయినది గన్కు వెంకన్న పంత్తులు అప్పాజీ పంత్తులు వెంక్కటరామునింగారు వెంక్కట కృష్ణనింగారు ప్రిభుత్వముచేశిన తర్వాతను వీరి కొమారులయిన నరసన్నగారు ప్రిభుత్వం చేస్తూవుండగా పయిని వ్రాశిన అప్పాజీ పంత్తులుగారి కొమారులయిన వెంక్కటేశంరావుగారు తాలూకా సభంపంచుకొనే యడల యీగ్రామం వెంకటేశంగారి వంతువచ్చిన సత్తెనపల్లె తాల్లూకాలో దాఖలు అయినది.

స్న ౧౨౦౫ ఫసలీ (1795 A.D) వర్కు వెంక్కటేశంరావుగారు ప్రిభుత్వంచేశిన మీదట వీరికొమారులయిన వెంక్కటరమణయ్యరావుగారు ప్రిభుత్వం చేస్తూ వున్నారు.

రిమాకుౕ గ్రామం గుడికట్టుకుచ్చెళ్లు ౭౫ కి మినహాలు

౦౹౦ గ్రామ కంఠాలు

౩౭ మాలపల్లె

౨ వాగులు ౨ కి

౨ డొంకలు ౪ కి

౫ పాతూరి మూతిౕ వేయించిన పంట చెరువు ౧ కి

౦౹౦ కేసరిశేటు గురప్ప వేయించ్చిన ధర్మముకుంట్ట ౧ కి

౦౹౦ యితనే వేయించిన తోట ౧ కి

౦౹౦ మోతాదు శెబ్బు దావావేయించిన ధర్మకుంట...

౦౹౦ చాకలి వీరడు వేయించిన ధర్మకుంట...

౦౹౦ మాలముత్తడు వేయించిన ధర్మ చెరువు ౧కి

౪ చవుడు దంత్తెల భూమి

---

౧౬౹౭

గ్రా తతిమ్మా ౫౮౧౭ కుయినాములు.

౫ గోలకొండ తురకలకు

౧ కరణాలు

౧ గోమఠం రాఘవాచాలుౕ గార్కి

౧ నందిపాటి వెంక్కటాచార్యుల వారికి

గౌరిజవోలు

౧ మాములూరి నరశింహాశాస్త్రిలు గారికి
౦౹౦ యలవర్తి రామకృష్ణమ్మ గారికి-
౦౹౦ చాతునూరి వెంకటాచలం
౧ మాడబూచి పాపాచార్యులు—
౦౹౦ శంకరముఖ ప్రిసన్న...
౧ (మసీదు) మాన్యం
౧ చట్టి పురుషోత్తమాచార్యులు
౧ ఘాలిరామ బ్రిహ్మ శాస్తులు
౦౹౦ చతువేదాల నరసింహ శాస్తులు
౧౦ పత్రి వెంకట నారాయణప్ప గారికి

౧౩౹౦ గా నిలువ ౧౨౹౨ కు

శెరీ ౩౪౹౨ సావరం రాజామానూరి వెంకట రమణయ్యరావుగారికి శ్రీముఖనామ సంవ్వత్సర చైత్రి బ౯ స్తిరవారం ది ౨౩ యెప్రియలు ఆ ౧౮౧౩ (1813 A. D) సంవత్సరం —

# ౮౬

# చముళ్లమూడి

